



# రాయల్ జర్నలిజం

ద్విభాషా దినపత్రిక

ROYAL JOURNALISM

RNI : APBIL/2023/86665

గుంటూరు | సంపుటి : 01 | సంచిక : 233 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | మంగళవారం 24 సెప్టెంబర్ 2024 | పేజీలు : 8 | వెల :రూ 2-00

GUNTUR | VOL-01 | ISSUE - 233 | CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO | 24 TUESDAY SEPTEMBER 2024 | PAGES : 8 | Rs :2-00


## తితిదే ప్రక్షాళనకు సమయం ఆసన్నమైంది: మంత్రి నాదెండ్ల



తెనాలి: తితిదే విషయంలో వైకాపా ప్రభుత్వం అహంకారంతో వ్యవహరించిందని మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చేపట్టిన ప్రాయశ్చిత్త దీక్షకు సంఘీభావంగా గుంటూరు జిల్లా తెనాలిలో నిర్వహించిన మహాయాగంలో ఆయన పాల్గొన్నారు.అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. "గత పాలకులకు తితిదే టికెట్లు అమ్ముకునే శ్రద్ధ.. ప్రసాదంపై లేదు. ఐదేళ్లుగా నాణ్యత లేని లడ్డూ ప్రసాదాలు తయారు చేశారు. సంబంధంలేని వ్యక్తులను పాలక మండలిలో నియమించారు. ఆలయ అభివృద్ధికి నిజాయతీగా పని చేసే వారినే నియమిస్తాం. తితిదే ప్రక్షాళనకు సమయం ఆసన్నమైంది" అని అన్నారు.

## శ్రీవారి ఆస్తుల పరిరక్షణ.. కూటమి ప్రభుత్వ బాధ్యత: పవన్ కల్యాణ్

అమరావతి: తిరుమల శ్రీవారి ఆస్తుల పరిరక్షణ బాధ్యత కూటమి ప్రభుత్వానిదేనని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. వేంకటేశ్వరుడిపై విశ్వాసంతో భక్తులు ఆస్తులు ఇచ్చారని, వాటిని నిరర్థక ఆస్తులంటూ గత తితిదే పాలకమండలి అమ్మే ప్రయత్నం చేసిందని ఆరోపించారు.గత ప్రభుత్వం తితిదే ఆస్తులకు, భగవంతుడి ఆభరణాలకు రక్షణ కల్పించిందా? లేదా? అనే కోణంలో విచారణ అవసరమన్నారు. శ్రీవాణి ట్రస్టుకు వచ్చిన విరాళాలు, ఖర్చుల లెక్కలను, స్వామివారి ఆభరణాలను పరిశీలించాలన్నారు. ఈ మేరకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు."తితిదేకు ఆంధ్రప్రదేశ్‌తోపాటు తెలంగాణ, మహారాష్ట్ర, కర్ణాటక, తమిళనాడు ఇలా చాలా రాష్ట్రాల్లో స్థిరాస్తులు ఉన్నాయి. ముంబయి, హైదరాబాద్ నగరాల్లో భవనాలు ఉన్నాయి. శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆస్తులను గత పాలకమండళ్లకు నేతృత్వం వహించినవారు కాపాడారా? వాటిని అమ్మేశారా? అనే సందేహాలు వస్తున్నాయి. తిరుమల శ్రీవారి ఆస్తులను పరిరక్షించే బాధ్యతను కూటమి ప్రభుత్వం తీసుకొంటుంది. ఈ క్రమంలో గత పాలక మండళ్ళు తితిదే ఆస్తులు విషయంలో చేసిన నిర్ణయాలపై సమగ్ర విచారణ చేయించాలని ముఖ్యమంత్రి చంద్రబాబుకు విజ్ఞప్తి చేస్తున్నాను.అదే విధంగా తిరుమల శ్రీవారికి కొన్ని శతాబ్దాలుగా రాజులు, భక్తులు నగలు, ఆభరణాలు అందజేశారు. వాటి జాబితాను కూడా పరిశీలించి, వాటి పరిస్థితిని కూడా గణించాలని తితిదే అధికారులకు సూచిస్తున్నాను. శ్రీవాణి ట్రస్ట్ ద్వారా ప్రతి భక్తుడి నుంచి రూ.10,500 తీసుకున్నారు. ఇందులో బిల్లు రూ.500కే ఇచ్చారు. ట్రస్ట్ ఏర్పాటు చేసినప్పటి నుంచి వచ్చిన ఆదాయాన్ని నాటి పాలక మండళ్ళు ఎటు మళ్లించాయో కూడా విచారించాలని ఇప్పటికే సీఎంను కోరా. శ్రీవాణి ట్రస్ట్ ద్వారా అటు కశ్మీర్ నుంచి ఇటు బెంగాల్ వరకూ ఆలయాలు నిర్మించేస్తామని అప్పటి పాలకులు చెప్పారు. అసలు ఆ ఆలయాలు ఎవరి ద్వారా నిర్మాణం చేపట్టారు? ఆ సంస్థ ఏమిటి? ఎంత మేరకు శ్రీవాణి ఆదాయం మళ్లించారో భక్తులకు తెలియజేయాల్సిన అవసరముంది.కేవలం తితిదే మాత్రమే కాదు.. దేవాదాయ శాఖ పరిధిలోని అన్ని ఆలయాలు, సత్రాల ఆస్తుల విషయంలో సమీక్ష అవసరమని చంద్రబాబుకు సూచిస్తున్నా.



ప్రభుత్వ ఆస్తులను తాకట్టు పెట్టిన గత పాలకులు దేవుడి మాన్యాలు, ఆస్తుల జోలికి వెళ్లకుండా ఉంటారా అనే సందేహం ప్రజల్లో ఉంది. ఆయా వివరాలు భక్తులకు అందుబాటులోకి వస్తే దేవుడి ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా ఉండటంతోపాటు, ఆలయాల పాలక మండళ్ళు జవాబుదారీతనంతో పని చేస్తాయి. ఆ దిశగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తుంది" అని పవన్ కల్యాణ్ తన ప్రకటనలో పేర్కొన్నారు.

## ఉల్లి ధరలకు చెక్.. బఫర్ స్టాక్ విడుదలకు కేంద్రం నిర్ణయం



దిల్లీ: దేశంలో ఉల్లి ధరలను నియంత్రించడానికి కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇది వరకే సేకరించి ముందస్తుగా నిల్వ చేసిన స్టాక్‌ను హోల్‌సేల్ మార్కెట్లోకి విడుదల చేయాలని నిర్ణయించింది. ఉల్లి ఎగుమతులపై ఆంక్షలు తొలగించిన నేపథ్యంలో దేశీయంగా ఉల్లి రిటైల్ ధరలు పెరుగుతుండడంతో కేంద్రం చర్యలు చేపట్టింది. దిల్లీతో పాటు మరికొన్ని ప్రధాన నగరాల్లోని హోల్‌సేల్ మార్కెట్లోకి బఫర్ స్టాక్‌ను విడుదల చేయాలని నిర్ణయించినట్లు వినియోగదారు వ్యవహారాల మంత్రిత్వ శాఖ కార్యదర్శి నిధి ఖరే సోమవారం పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా రాయితీ ఉల్లిని రిటైల్‌గా విక్రయించే ఆలోచన చేస్తున్నట్లు చెప్పారు."ఇటీవల ఎగుమతుల సుంకం ఎత్తివేసిన నేపథ్యంలో ఉల్లి ధరలు పెరుగుతాయని అంచనా వేస్తున్నాం. దీంతో 4.7 లక్షల టన్నుల బఫర్ స్టాక్ విడుదలకు నిర్ణయించాం. దీంతో పాటు ఖరీఫ్‌లో పెరిగిన ఉల్లి విస్తీర్ణంతో ఉల్లి ధరలకు కళ్లెం పడుతుందని ఆశిస్తున్నాం" అని పేర్కొన్నారు. ఉల్లి ఎగుమతులపై ఉన్న ఆంక్షలను ఎత్తివేస్తూ కేంద్రం పది రోజుల క్రితం నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. టన్నుకు 550 డాలర్లుగా ఉన్న కనీస ఎగుమతి ధరను తొలగించింది. దేశీయంగా ఉల్లి రైతులకు మెరుగైన ధర దక్కాలన్న ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకుంది. మరోవైపు ముడి పామాయిల్, రిఫైన్డ్ సన్‌ఫ్లవర్ ఆయిల్ దిగుమతులపై సుంకాన్ని పెంచింది.ఈ క్రమంలోనే దేశీయంగా ఉల్లి ధరలు క్రమంగా పెరుగుతున్నాయి. దేశ రాజధాని దిల్లీలో కిలో రూ.55 పలుకుతోంది. ముంబయిలో రూ.58, చెన్నైలో రూ.60 చొప్పున విక్రయిస్తున్నారు. ఇతర ప్రధాన నగరాల్లోనూ ఇదే పరిస్థితి. దీంతో ఉల్లిపై ఆంక్షల ఎత్తివేసినప్పటి నుంచి ఎన్‌సీసీఎఫ్, నాఫెడ్ ద్వారా దిల్లీ సహా ఇతర రాష్ట్ర రాజధానుల్లో రూ.35కే కిలో చొప్పున మొబైల్ వ్యాన్ల ద్వారా కేజీ ఉల్లిని కేంద్రం విక్రయిస్తోంది. జాతీయ సగటు కంటే ఉల్లి ధర ఎక్కువగా ఉన్న నగరాల్లో రాయితీ ఉల్లి విక్రయాలు చేపట్టనున్నట్లు చెప్పారు. దేశీయంగా రైతులకు రక్షణ కల్పించే ఉద్దేశంతోనే వంట నూనెలపై దిగుమతుల సుంకం పెంచినట్లు తెలిపారు. టమాటా ధరలను ఎప్పటికప్పుడు గమనిస్తున్నామని, అవసరమైతే జోక్యం చేసుకుంటామని పేర్కొన్నారు.

## బెంగళూరును వణికించిన హత్యోదంతం.. అనుమానితుడు బెంగాల్‌లో!

బెంగళూరు: దిల్లీలో రెండేళ్ల క్రితం జరిగిన శ్రద్ధా వాకర్ హత్యోదంతం తరహాలో ఇటీవల బెంగళూరు లో వెలుగుచూసిన దారుణం అక్కడి ప్రజల్ని వణికిస్తోంది.మహాలక్ష్మి (29) అనే మహిళను చంపి.. 30కి పైగా ముక్కలుగా కోసి, ఇంట్లో ఫ్రిజ్‌లో కుక్కిన కేసులో పోలీసులు కొంత పురోగతి సాధించారు. ఈ కేసుతో సంబంధం ఉన్న అనుమానితుడు బెంగాల్‌కు చెందినవాడని.. అతడు అక్కడే ఉన్నట్లు భావిస్తున్నట్లు కర్ణాటక హోంమంత్రి జి.పరమేశ్వర్ వెల్లడించారు. అతడిని త్వరగా అరెస్టు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కేసులో ఇప్పటివరకు ఎవరినైనా కస్టడీలోకి తీసుకున్నారా? అని విలేకర్లు ప్రశ్నించగా.. అలాంటిదేమీ లేదని హోంమంత్రి స్పష్టం చేశారు. కొందరు అనుమానితులను మాత్రం పోలీసులు విచారిస్తున్నట్లు తెలిపారు. మహిళల భద్రతపై



ఆందోళనలు వ్యక్తమవుతున్న వేళ.. అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామన్నారు.తన భర్త నుంచి విడిపోయి బెంగళూరులోని వయ్యాలి కావల్ ప్రాంతంలో ఒంటరిగా నివసిస్తున్న మహిళ దారుణ హత్యకు గురైన ఘటన శనివారం వెలుగుచూసింది. తీవ్ర కలకలం రేపిన ఈ కేసులో ఆరు ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేసిన పోలీసులు.. దుండగుడి కోసం ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టారు. ఆమెతో నిరంతరం సంబంధాలు కలిగిన వ్యక్తులపై నిఘా పెట్టడంతో పాటు అన్ని కోణాల్లో దర్యాప్తు చేశారు. చివరికి అనుమానితుడు బెంగాల్‌లో ఉన్నట్లు గుర్తించారు. మరోవైపు, దుండగుడు ఫ్రిజ్‌లో దాచిపెట్టిన మహిళ శరీర భాగాలను స్వాధీనం చేసుకున్నారు.

**వెంటనే అరెస్టు చేయండి: ఎన్‌సీడబ్ల్యూ డిమాండ్**

ఈ హత్యోదంతంపై జాతీయ మహిళా కమిషన్ స్పందించింది. మహిళను కిరాతకంగా చంపిన వ్యక్తిని వెంటనే అరెస్టు చేయాలని బెంగళూరు పోలీసులను ఆదేశించింది. ఈ ఘటన తమకు మీడియా ద్వారా తెలిసిందని 'ఎక్స్'లో పేర్కొంది. ఈ మొత్తం వ్యవహారంపై మూడు రోజుల్లో వివరణాత్మక నివేదిక ఇవ్వాలని సూచించింది.

## కాంగ్రెస్ దళిత వ్యతిరేక పార్టీ.. సెల్జాను అవమానించింది: అమిత్ షా విమర్శలు




తోహానా: కాంగ్రెస్ దళిత వ్యతిరేక పార్టీ అని భాజపా అగ్రనేత, కేంద్ర హోంమంత్రి అమిత్ షా విమర్శించారు. హరియాణా అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా తోహానాలో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో ఆయన ప్రసంగించారు.దళిత నేతలైన కుమారి సెల్జా, అశోక్ తన్వార్ వంటి నేతలతో పాటు ప్రతి ఒక్కరినీ ఆ పార్టీ అవమానించిందని మండిపడ్డారు. రిజర్వేషన్ల అంశంపై రాహుల్ గాంధీ అమెరికాలో చేసిన వ్యాఖ్యలను ప్రస్తావించిన అమిత్ షా.. ఈ దేశంలో ఎస్సీలు, ఓబీసీల రిజర్వేషన్లను కాపాడేవారు ఎవరైనా ఉన్నారంటే.. అది ప్రధాని నరేంద్ర మోదీ ఒక్కరేనన్నారు.'గత పదేళ్లుగా హరియాణాలోని ప్రతి గ్రామాన్నీ అభివృద్ధి చేశాం. రాబోయే ఐదేళ్లకు మళ్లీ భాజపాను ఆశీర్వదించండి. కేంద్రంలో మోదీ సర్కార్ ఉంది.. ఇక్కడ భాజపా ప్రభుత్వం ఏర్పాటైతే.. ఈ డబుల్ ఇంజిన్ సర్కార్ హరియాణాను దేశంలోనే నంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దుతుంది. గతంలో కాంగ్రెస్ పాలనలో హరియాణా రైతుల భూముల విషయంలో అవినీతికి పాల్పడ్డారు" అని అమిత్ షా ఆరోపించారు. కుమారి సెల్జా ప్రస్తుతం కాంగ్రెస్ ఎంపీగా, సీడబ్ల్యూసీ సభ్యురాలిగా కొనసాగుతున్నారు. ఆమె అసెంబ్లీ ఎన్నికల్లో పోటీకి ఆసక్తి కనబరచగా.. అందుకు అధిష్ఠానం నిరాకరించింది. అలాగే, కొన్నేళ్ల పాటు కాంగ్రెస్‌లో కీలక నేతగా ఉన్న అశోక్ తన్వార్ ఈ ఏడాది జనవరిలో భాజపాలో చేరిన విషయం తెలిసిందే.

## న్యాయస్థానం, దేవుడి కోర్టులో శిక్షలకు జగన్ రెడీగా ఉండాలి



విజయవాడ : న్యాయస్థానం, దేవుడి కోర్టులో శిక్షలకు వైకాపా అధినేత జగన్ సిద్ధంగా ఉండాలని రాష్ట్ర విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ అన్నారు. జగన్ పాపం పండిందని విమర్శించారు.తిరుమల శ్రీవారి విషయంలో చేయకూడని పనులన్నీ చేశారని మండిపడ్డారు. ఇప్పటికే ప్రజా కోర్టులో శిక్ష పడిందన్నారు. అధికారం అండగా ఉందనే అహంకారంతో జగన్ కమీషన్ల కక్కుర్తితో కలియుగ ప్రత్యక్ష దైవం వెంకటేశ్వర స్వామి సన్నిధిలో కల్తీ పనులు చేశారని దుయ్యబట్టారు. అడ్డంగా దొరికిపోయేసరికి జగన్ తన ఫేక్ ముఠాలను దించి తప్పుడు సమాచారం సోషల్ మీడియాలో వ్యాప్తి చేస్తున్నారని ధ్వజమెత్తారు. జంతువుల కొవ్వు కలిపిన నాలుగు ఏఆర్ డెయిరీ నెయ్యి లారీలను తితిదే తిప్పి పంపిందన్నారు. నివేదిక ఈ విషయం స్పష్టం చేసిందని.. సీఎం, ఈవో కూడా అదే చెప్పారన్నారు.

## అమరావతిలో ప్రపంచ బ్యాంకు ప్రతినిధుల పర్యటన..



అమరావతి: ఏపీ రాజధాని అమరావతిలో ప్రపంచ బ్యాంకు, ఏడీబీ ప్రతినిధులు సోమవారం పర్యటించారు. లింగాయపాలెం గ్రామస్థులతో ప్రపంచ బ్యాంకు ప్రతినిధులు భేటీ అయ్యారు.రాజధాని భూసమీకరణ, రైతు కూలీల జీవన ప్రమాణాలతో పాటు వారి స్థితిగతులపై చర్చించారు. అనంతరం వీఐటీ యూనివర్సిటీలో యాజమాన్య ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ భేటీలో ప్రపంచ బ్యాంకు, ఏడీబీ ప్రతినిధులతో పాటు సీఆర్డీఏ అదనపు కమిషనర్ కూడా పాల్గొన్నారు.

## విద్యార్థులకు అండగా నిలిచిన భారత విద్యార్థి ఫెడరేషన్

రాయల్ జర్నలిజం ( బాపట్ల ) సెప్టెంబర్ 23 : భారత విద్యార్థి ఫెడరేషన్ రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా ఈరోజు బాపట్ల జిల్లా లోని విద్యార్థుల సమస్యలపై బాపట్ల జిల్లా కలెక్టర్ గారికి వినతి పత్రం అందజేయడం జరిగింది ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ బాపట్ల జిల్లా అధ్యక్ష మరియు కార్యదర్శులు భాను తేజ,నితిన్ మాట్లాడుతూ విద్యారంగలో అనేక సమస్యలతో విద్యార్థులు సరైన వసతి గృహాలు లేక చార్జీలు పెంచకపోవడం వలన సరైన పోషక ఆహారం అందక త్రైమాసిక ఫీజులు కట్టలేక చదువుకోవాలని ఆశ ఆలోచన ఉన్నప్పటికీ చదువుని కొనసాగించలేక కొందరు విద్యార్థులు ఇళ్లకే పరిమితం అయిపోతున్నారు అనేక ఇబ్బందులు పడుతూ చదువుకుంటున్న విద్యార్థులకు ప్రభుత్వాలు స్పందించి

1. వరద ముంపు ప్రాంతాల్లో నష్టపోయిన విద్యార్థులకు ఫీజులు రద్దు చేయాలి.

2. పెండింగ్ లో ఉన్న వసతి, విద్య దీవెన రూ.3,000 కోట్ల బకాయిలు విడుదల చేయాలి



3. జీవో నెం 77ను రద్దు చేస్తాన్న హామీని నిలబెట్టుకోవాలి. పిజి ఫీజు రీయింబర్స్ ఇవ్వాలి

4. డిగ్రీ లో మేజర్, మైనర్ విధానాన్ని రద్దు చేయాలి.

5. పెరిగిన ధరలకు అనుగుణంగా సంక్షేమ హాస్టల్ మెస్ చార్జీలు రూ.3,000 పెంచాలి. నిధులు కేటాయించి మౌలిక సదుపాయాలు కల్పించాలి.

6. ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అమలు చేయాలి.

7. ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ దిశగా అడుగులు వేయడం ఆపాలి.

8. ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులు భర్తీ చేయాలి. అంటూ పలు డిమాండ్లను వెంటనే అమలు చేయాలని విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఈ డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కరించే విధంగా చూడాలని కోరుతున్నాను. ఈ కార్యక్రమంలో భాగంగా ఎస్ఎఫ్ఐ నాయకులు గురువా శ్రీను, ఆనంద్ కృష్ణ ,నరేంద్ర ,గోవర్ధన్, గణేష్, గిరి, ఎస్ఎఫ్ఐ మాజీ నాయకులు కె శరత్ తదితరులు పాల్గొన్నారు.

# సిమెంటు రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేసిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



రాయల్ జర్నలిజం చిన్నమండెం, సెప్టెంబర్ 23:–చిన్నమండ మండలం, బోరెడ్డిగారిపల్లెలో సోమవారం రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సిమెంటు రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ. గతంలో గ్రామాలు అభివృద్ధికి నోచుకోక ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొనే వారిని నేడు ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రతి గ్రామానికి సిమెంట్ రోడ్లు, డ్రైనేజీ కాలువలు ఏర్పాటు చేసి సమస్యలు పరిష్కరించడం జరుగుతుందన్నారు. రాయచోటి నియోజకవర్గంలోని రాయచోటి, సంబేపల్లి, గాలివీడు, లక్కిరెడ్డిపల్లె, రామాపురం, చిన్నమండెం మండలాలలో ప్రతి గ్రామానికి సిమెంటు రోడ్లు, డ్రైనేజీ కాలువలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. కొన్ని గ్రామాలలో నీటి సమస్య అధికంగా ఉందని నీటి సమస్య పరిష్కారానికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు. రాబోయే ఐదు సంవత్సరాలలో రాయచోటి నియోజకవర్గం రూపురేఖలు మార్చి మరింత అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు.

# 20 సెంట్లలో అగ్రికల్చర్ ఎ టీ యం మోడల్



రాయల్ జర్నలిజం,గాలివీడు ,సెప్టెంబర్ 23:–గాలివీడు మండలం గోరంచెరువు యూనిట్ లో మండల అగ్రికల్చర్ ఆఫీసర్ యం. మురళీధర్. ప్రకృతి వ్యవసాయం మాస్టర్ ట్రైనర్ ఎస్. వెంకటరమణ, మోడల్ మేకర్ రామయ్య వారి ఆధ్వర్యంలో ఐ సి ఆర్ పీ పరమేశ్వరి తన సొంత పొలంలో 20 సెంట్స్ లో ఎ టీ యం మోడల్ సౌయింగ్ చేయడం జరిగింది. అందులో భాగంగా నారును విత్తనాలను బీజామృతంతో నారు శుద్ధి చేసి మొక్కలు నాటేటప్పుడు ఘనజీవామృతం వేసి నాటడం జరిగింది.ఎ టీ యం మోడల్ గురించి మండల అగ్రికల్చర్ ఆఫీసర్ మురళీధర్ వివరించుతూ, ముల్లంగి, ఆకుకూరలు, దిగుబడి 30 రోజుల నుంచి మొదలవుతుంది.70 రోజులు నుంచి బీట్రూట్ రావడం జరుగుతుంది. 90 రోజులకు క్యారెట్ రావడం జరుగుతుంది, గోరుచిక్కుడు, వంగ, బెండ, టమోటా, మిరప, బీన్సు, బంతి, అలసంద, అనప, కంది, మొక్కజొన్న ఇలా ప్రతిరోజు రైతుకు ఆదాయం వస్తూనే ఉంటుంది. 20 సెంట్స్ రైతులకు దాదాపు 22 రకాల కూరగాయలు, ఆకుకూరలు, తిగజాతులు, సుగంధద్రవ్యాలు, పప్పు ధాన్యాలు, ఇలా అన్నీరకాలు పంటలు నిరంతరాదాయం వచ్చేటట్లు ఏటీఎం మోడల్ ను పెట్టించడం జరిగింది. ఇలా పెట్టడం వల్ల రైతులు కూడా ఈ మోడల్ ను అభినందించి పొలం పక్కరైతులు చూసి ఈ మోడల్ ను పెట్టడానికి ముందుకు రావడం జరిగింది. ఇందులో భాగంగా యూనిట్ ఇన్చార్జులు వెంకటరమణ, నరసింహశ, నాగరాజు, యశోధమ్మ, ఐ సి ఆర్ పీ లు మరియు రైతులు పాల్గొనడం జరిగింది.

# 42 ఏళ్లుగా టీడిపి జెండా మోసిన సుగువాసి కుటుంబం



రాయల్ జర్నలిజం రాయచోటి సెప్టెంబర్ 23: అన్నమయ్య రాయచోటిరాయలసీమ లోనే బలమైన బలిజ సామాజిక వర్గం నుంచి వచ్చిన సుగవాసి కుటుంబం కు న్యాయం చేయడం లో ఎందుకంత నిర్లక్ష్యం?

టీడీపీ కీ కాపులను దూరం చేసే కుట్రలు చేస్తోంది ఎవరు?

రాయలసీమ లో 4 సార్లు ఎమ్మెల్యే గా ఒక్కసారి ఎంపీ గా గెలిచిన ఏకైక బలిజ /కాపు కుటుంబం సుగవాసి దే.

రాజంపేట పార్లమెంట్ వ్యాప్తంగా అనుచరులు, కార్యకర్తలు ఉన్న సుగవాసి కుటుంబాన్ని పార్టీ కీ దూరం చేయాలనీ చూస్తోంది ఎవరు?

గెలుపు / ఓటమి ప్రాతిపదిక అయితే... నాలుగు సార్లు ఎమ్మెల్యే గా / ఒక్కసారి ఎంపీ గా గెలిచినప్పుడు పార్టీ ఏమిచ్చింది?

42 యేండ్లు గా పార్టీ జెండా మోసినందుకా ఈ అన్యాయం?

42 యేండ్లు గా టీడీపీ కార్యకర్తలకు ఆర్థికంగా, రాజకీయంగా అండగా నిలిచినందుకేనా ఈ అన్యాయం?

రాయచోటి లో సహకరించండనీ ఆదేశిస్తే సహకరించారు, రాజంపేట పార్లమెంట్ కు వెళ్ళండి అంటే వెళ్లారు... కాదు... రాజంపేట అసెంబ్లీ కీ వెళ్ళమంటే వెళ్లారు..

పార్లమెంట్ పరిధిలో కాపు నాయకుడు ఉండకూడదన్న కుట్రలతో అందరూ కలిసి వల పన్ని చివరి నిముషంలో వెన్నంటి ఉండి వెన్నుపోటు పొడిచారు.

ఓడినా / గెలిచినా పార్టీ కోసం గట్టిగా నిలబడ్డారు... పని చేస్తున్నారు... అండగా నిలవాల్సిన పార్టీ చేయూత నిస్తుందా? కుట్ర దారుల మాయలో పడి పార్టీ కీ దూరం చేసుకుంటదా? కాలం సమాధానం చెబుతుంది.

# బోగస్ సర్టిఫికేట్లును నిషేధించి ఏరివేయాలి

## జేఏసీ రాష్ట్ర కన్వీనర్ యర్రపురెడ్డి విశ్వనాథరెడ్డి



రాయల్ జర్నలిజం ,సంబేపల్లి, సెప్టెంబర్ 22:– ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖలో ప్రభుత్వ అనుమతులు లేని (బోగస్) శిక్షణ సంస్థల పేరుతో చెలామణీలో ఉన్న మల్టీ పర్పస్ హెల్త్ అసిస్టెంట్ (మెల్) బోగస్ సర్టిఫికేట్లును నిషేదించి వెంటనే ఏరివేయాలని, 22 సంవత్సరల నుండి ఎదురు చూస్తున్న ప్రభుత్వ శిక్షణ సంస్థలందు శిక్షణ పొందిన నిజమైన(జెన్యూన్) సర్టిఫికేట్లు గలవారికి వెంటనే రెగ్యులర్ చేయాలని ఏపి రాష్ట్ర రవాణా యువజన క్రీడలు శాఖ మంత్రి వర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారికి ఏపి డియస్సి కాంట్రాక్టు పారామెడికల్ ఉద్యోగుల జేఏసీ రాష్ట్ర కన్వీనర్ యర్రపురెడ్డి విశ్వనాథరెడ్డి కోరారు.22–09–2024 తేదీన ఆదివారం ఉదయం శిబ్యాల గ్రామ పంచాయతీలోని జరిగిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో ఏపి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారిని ఉద్దేశించి వ్రాసిన వినతి పత్రాన్ని మంత్రిగారికి అందజేసి ఇది మంచి ప్రభుత్వం అనే విధంగా హెల్త్ అసిస్టెంట్ల మేల్ బోగస్ సర్టిఫికేట్లును నిషేధించి ఏరివేయాలని, నీవే మాకు దిక్కు మంత్రి గారూ, ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకెళ్లి మాకు సత్వర న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని విశ్వనాథరెడ్డి వేడుకొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వము ఇతర శాఖలతో పాటు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖలోని అన్ని జిల్లాల్లో ఉన్నటువంటి కాంట్రాక్ట్ మల్టీ పర్పస్ హెల్త్ అసిస్టెంట్ (మగ)ను రెగ్యులర్ చేయడానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ, శాసనమండలి "ఆంధ్రప్రదేశ్ రెగ్యులరైజేషన్ ఆప్ సర్వీసెస్ ఆప్ కాంట్రాక్టు ఎంప్లాయిస్ ఆక్ట్ 2023( ఆక్ట్ 30 ఆప్ 2023) చట్టం చేయడం, అలాగే గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చి, జీవో యం యస్ నెంబర్ 114 ప్రకారం వారి యొక్క కాంట్రాక్ట్ సర్వీసులు రెగ్యులర్ చేయుటకు అనుమతులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు ఇవ్వడం, రెగ్యులర్ చేయడం కూడా జరిగిందని ఆ వినతిపత్రంలో పేర్కొన్నారు.రాష్ట్రంలో దాదాపు 70 శాతం వరకు ఈ నాలుగు సంస్థలు 1) అల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ లోకల్ సెల్ఫ్ గవర్నమెంట్ బొంబాయి/ కర్నాటక, 2) ఇన్స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ %డ% హైజీన్, న్యూ ఢిల్లీ, 3) పబ్లిక్ హెల్త్ అండ్ శానిటేషన్ టెక్నాలజీ, విశాఖపట్నం, 4) పబ్లిక్ హెల్త్, సైన్స్ అండ్ టెక్నాలజీ, ఒంగోలు. ప్రభుత్వ నుంచి అనుమతులు లేని ప్రైవేటు ( బోగస్ ) శిక్షణ సంస్థలకు చెందిన బోగస్ సర్టిఫికెట్లు కలిగిన వారు ఉన్నారని,వారి యొక్క సర్టిఫికెట్లు బోగస్ అని అధికారులకు తెలిసినప్పటికీ వారి సర్వీసును రెగ్యులర్ చేసిన అధికారులకు పలుమార్లు విన్నవించుకున్నప్పటికీ ,వారి యొక్క సర్టిఫికెట్లు వెరిఫికేషన్ చేయకుండా అసలు నిజాలను గోప్యంగా ఉంచి, వారి యొక్క సర్వీస్ రెగ్యులర్ చేయుటకు ముందడుగు వేశారని ఆయన పిర్యాదులో పేర్కొన్నారు. నిజానికి ప్రభుత్వం నుంచి అనుమతులు పొందని ఆ నాలుగు బోగస్ శిక్షణ సంస్థల నుండి సర్టిఫికెట్లు పొందిన అభ్యర్థులు శిక్షణ పొందకుండానే సర్టిఫికెట్లు మార్కెట్లో కొనుక్కోవడం జరిగిందని, నిజానికి శానిటరీ ఇన్స్పెక్టర్ కోర్స్ అనేది ప్రభుత్వం మెడికల్ కాలేజీలో మాత్రమే ఉండేదని ,ఈ కోర్సు నిలుపుదల చేసి, ఆ కోర్సు స్థానంలో ప్రభుత్వ రీజినల్ఫ్యామిలీ వెల్ఫేర్ ట్రైనింగ్ సెంటర్ల ద్వారా, బహుళార్థ సాధక ఆరోగ్య కార్యకర్తల శిక్షణను పరిమిత సీట్లను కేటాయించి శిక్షణ ఇచ్చేవారని తెలిపారు.ప్రభుత్వ శిక్షణ పొందిన శానిటరీ ఇన్స్పెక్టర్ ట్రైనింగ్ కోర్స్ ప్రభుత్వ మెడికల్ కాలేజీలలో శిక్షణ పొందిన వారి కోసం ఏర్పాటుచేసిన, సర్వీస్ రూల్స్ జీవోలో ఉన్న క్లాసులు అడ్డం పెట్టుకొని మొత్తం డ్రామా నడిపారని తెలిపారు.ఇక్కడ అసలు నిజం ఏమిటంటే సంస్థలు లేవుని, అందులో శిక్షణ లేదుని, సంస్థలుగాని, శిక్షణ కోర్సుగాని ప్రభుత్వ అనుమతులే లేవుని అందులో తెలిపారు.ఒకే సంవత్సరంలో ఇంటర్మీడియట్ మరియు డిప్లమో కోర్సు, అలాగే ఒకే సంవత్సరంలో యస్.యస్.సి మరియు డిప్లమో కోర్సు, లేదా ఇంటర్ అయిపోయిన వెంటనే కేవలం నెలల వ్యవధిలోనే డిప్లమో సర్టిఫికెట్లు లేదా యస్.యస్.సి అయిపోయిన నెలల వ్యవధిలోనే డిప్లమో సర్టిఫికెట్లు, లేదా 9 నెలల కాల వ్యవధిలోనే లేదా సంవత్సరంలో ఎన్ని నెలలు ఉంటే అన్ని నెలలో సర్టిఫికెట్లు రిలీజ్ చేయబడ్డాయిని పిర్యాదు పేర్కొన్నారు. సర్వీస్ రూల్స్ జీవో యం.యస్ నెంబర్ 273 హెచ్. యం %డ% యస్.డబ్ల్యు 1989 సంవత్సరం ప్రకారం శానిటరీ ఇన్స్పెక్టర్ ట్రైనింగ్ కోర్స్ , అది ప్రైవేట్ శిక్షణ సంస్థ అయినా, లేదా ప్రభుత్వ శిక్షణ సంస్థ అయినా, అ నిబంధన ప్రకారం బోర్డ్ ఆఫ్ ఎగ్జామినర్ ను రాష్ట్ర ప్రభుత్వంచే నియమించబడి, ప్రభుత్వముచే పరీక్షలు నిర్వహించబడి, సర్టిఫికేట్లను సంబంధిత అథారిటీ అవార్డు చేయబడాలని నిబంధన ఉందని తెలిపారు.ప్రభుత్వం ముఖ్యంగా గమనించాల్సింది ఏమిటంటే, ప్రైవేట్ (బోగస్ సంస్థలు) వాళ్ళ సర్టిఫికెట్ కోర్సు గవర్నమెంట్ ఆధ్వర్యంలో కండక్ట్ చేయబడలేదు. ఈ సంస్థల పరీక్షలు నిర్వహించుటకు బోర్డ్ ఆఫ్ ఎగ్జామినర్ ను ఏ స్టేట్ గవర్నమెంట్ తో కూడా నియమించ బడలేదని, గెజిట్ నోటిఫికేషన్ లో చాలా క్లియర్ గా సంబంధిత పోస్ట్ కు ఇంటర్మీడియట్ విద్యార్హత ఉండాలనే నిబంధన పొందు పర్చడం జరిగిందని తెలిపారు.గెజిట్ నోటిఫికేషన్ ప్రకారం జీవో యం.యస్ నెంబర్: 273 హెల్త్ యం 1989 సర్వీస్ రూల్స్ లో చాలా క్లియర్ గా కోర్సు ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించబడి, బోర్డ్ ఆఫ్ ఎగ్జామినర్ ను ప్రభుత్వం చేత కానిస్టిట్యూట్ చేయబడి ఉండాలి, ఈ నిబంధన, చాలామంది సర్టిఫికెట్లలో పాటించనట్లు కనబడటం లేదని ,అభ్యర్థుల సర్టిఫికెట్లను పరిశీలిస్తే వారు పొందిన సర్టిఫికెట్లు మొత్తం సెల్ఫ్ స్టైల్ ప్యాబ్రికేటడ్ సర్టిఫికెట్లు మాత్రమేనని తెలుస్తుందని పిర్యాదులో పేర్కొన్నారు. ఇవన్నీ ఏవి పట్టించుకోకుండా అధికారులు సర్వీసు రూల్స్ జీవోకు విరుద్ధంగా ఉన్నాసరే, అవినీతికి పాల్పడి వాళ్ళ యొక్క కాంటాక్ట్ సర్వీస్ ను రెగ్యులర్ చేయుటం జరింగిందని తెలిపారు. బహుశా ఇట్లాంటిది భారతదేశ చరిత్రలో అతిపెద్ద సర్టిఫికెట్ల కుంభకోణమని తెలిపారు. ఈ నాలుగు శిక్షణ సంస్థల యాజమాన్యాలు ముందస్తు ప్రణాళిక మేరకు, వారు ముందుగా కోర్సు పేరు పెట్టుకుని రూపొందించుకున్న సర్టిఫికెట్ కు, మల్టీ పర్పస్ హెల్త్ అసిస్టెంట్( మగ ) ఉద్యోగానికి ఈ యొక్క శానిటరీ ఇన్స్పెక్టర్ కోర్స్ సర్టిఫికెట్ చెల్లుబాటు అవుతుందని జీవో నెంబర్ 273 హెచ్ యం, యప్ డబ్ల్యు 1989 లో ఉన్న రూల్ పొజిషన్ అడ్డం పెట్టుకొని పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడ్డారని వారు తెలిపారు.కొంతమంది అవినీతి అధికారుల చేత అక్రమ మార్గాల జీవో లు పుట్టించి, అటు న్యాయవ్యవస్థను, ఇటు సమాజాన్ని మొత్తం మోసం చేశారని ,నిజానికి న్యాయస్థానాలు కూడా ఎక్కడ వ్యాఖ్యానించిన గుర్తింపు పొందిన శిక్షణ సంస్థలని చెప్పిందే కానీ, సర్టిఫికెట్ లు అని మాత్రం చెప్పలేదని తెలిపారు.అయితే ఇక్కడ తమాషా ఏమిటంటే శిక్షణ సంస్థలకు అనుమతులు లేవు గానీ , వారు ఇచ్చినటువంటి సర్టిఫికెట్లకు మాత్రం అనుమతులు వచ్చాయిని, ఇదెక్కడి న్యాయమని. వారు చెప్పే కోర్సును ఏ గవర్నమెంట్ రూపొందించింది? ఆ కోర్సు శిక్షణ ఇవ్వడానికి విద్యార్హతలు ఏమిటి? ఎంత మందికి శిక్షణ ఇవ్వాలి? ఎంతకాలం శిక్షణ ఇవ్వాలి? వీరి అడ్మిషన్ విధానం ఏమిటి? రూల్ ఆఫ్ రిజర్వేషన్ ఏమిటి? అని అనేక ప్రశ్నలు వస్తాయిని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ విద్యా చట్టం 1982 ప్రకారం వీళ్ళు అనుమతులు తీసుకున్నారా ? అంటే అవి ఏవి లేవుని, నియమాలు పాటించలేదుని. అయినా అధికారులు గమనించుట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే ఎంతమంది శిక్షణ పొందారు? ఎంతమంది ఫెయిల్ అయ్యారు? ఎంతమంది పాసాయ్యారు? ఇటువంటి విషయాల గురించి రాష్ట్ర ప్రభుత్వాల దగ్గర రికార్డులు ఏమైనా ఉన్నాయా? అంటే ఇవన్నీ ఏమీ లేకుండానే ,వాళ్లే బోగస్ సర్టిఫికెట్లు ప్రింట్ చేసుకున్నారని తెలిపారు. వీళ్ళ ఉద్యోగాలను అధికారులు రెగ్యులర్ చేసారని తెలిపారు.ఆంధ్రప్రదేశ్ విద్యా చట్టాలన్నిటిని తుంగలో తొక్కి, అవినీతికి పాల్పడ్డారని, ఈ శిక్షణ సంస్థలు బోగస్ అని, విజిలెన్స్ %డ% ఎన్ఫోర్స్మెంట్ డిపార్ట్మెంట్ వారి విచారణలో తేలిందని, సంబంధించిన విచారణ నివేదికను కూడా పిర్యాదుతో జతపరిచినట్లు పెర్కొన్నారు. . సంబంధిత అధికారులు వాళ్ల సర్టిఫికెట్లు చెల్లుతాయని, వక్ర భాష్యం చెప్పినా, వాళ్లకి ఇచ్చిన జీవోలు గమనిస్తే కచ్చితంగా సర్వీస్ రూల్స్ జీవో 273 వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ 1989 ప్రకారం వాళ్లు అనుసరించాలని నియమం ఉందని తెలిపారు. మరీ సర్వీస్ రూల్స్ లో ఉన్నట్లు కోర్సు కండక్టెడ్ బై ద స్టేట్ గవర్నమెంట్, బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేర్ కానిస్టిట్యూట్ బై స్టేట్ గవర్నమెంట్, అనే నిబంధన ఉందని తెలిపారు.అయితే ఆ నాలుగు బోగస్ శిక్షణ సంస్థల యాజమాన్యాలు వీటిని ఎందుకు ఫాలో కాలేదుని, వారికి ఏమైనా స్వతంత్ర ప్రతిపత్తి హోదా కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు ఏమైనా ఇచ్చిందా? ఒకవేళ ప్రభుత్వ అధికారులు వాళ్ళ యొక్క సర్టిఫికెట్లకు రికగ్నైజేషన్ ఇచ్చారని వకాల్తా పుచ్చుకొని మాట్లాడినా, జీవో నెంబర్ 273 వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ 1989, సర్వీస్ రూల్స్ ప్రకారం బోర్డ్ ఆఫ్ ఎగ్జామినర్ను కానిస్టిట్యూట్ చేసినటువంటి ఏ స్టేట్ గవర్నమెంట్ అయితే ఆ స్టేట్ గవర్నమెంట్ చేత సర్టిఫికెట్ జారీ చేయబడి ఉన్న సర్టిఫికెట్లు మాత్రమే చెల్లుబాటు అవుతాయని, ఎందుకు గమనంలోకి తీసుకోవట్లేదో దాన్ని గురించి అధికారులు ఆలోచించాలని, సుప్రీంకోర్టు ఫైనల్ జడ్జిమెంట్ లో కూడా రెగ్యులర్ నియామకులకు వెళ్లేటప్పుడు సర్వీస్ రూల్స్ ఏవైతే పొందుపరచ బడ్డాయో అట్టి సర్వీసు రూల్స్ ను కచ్చితంగా పాటించాలని వ్యాఖ్యానించడం జరిగిందని తెలిపారు. అధికారులు అవేవీ ఫాలో కావట్లేదని, నిజంగా రాష్ట్ర వైద్య శాఖ అధికారులు వారిని ప్రోత్సహిస్తున్నట్లు జివో యం యస్ నెంబర్ 273 వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ 1989 రూల్ పొజిషన్లో ఉన్నట్లుగానే ఆ నాలుగు ప్రైవేటు (బోగస్) శిక్షణ సంస్థలు వారు సొంతంగా ప్రింట్ చేసుకున్న సర్టిఫికెట్లు కూడా అర్హత ఉన్నట్లు ఎందుకు పేర్కొనలేదు? సర్వీసు రూల్స్ 273 జీవోను ఎందుకు అనుసరించమని, ఎందుకు చెప్పడం జరిగిందని,అంటే దాని అర్థం ప్రైవేట్ అయినా, గవర్నమెంట్ అయినా కోర్సు కండక్టెడ్ చేయడంగాని, బోర్డ్ ఆఫ్ ఎగ్జామినర్ను కానిస్టిట్యూట్ చేయడం గానీ ప్రభుత్వ ఆధ్వర్యంలో జరగాలనేది అసలు నిజం. రెగ్యులరైజేషన్ కొరకు, అభ్యర్థుల యొక్క సర్టిఫికెట్లలో ఎక్కడ కూడా కోర్సు ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించినట్లుగానీ లేదా బోర్డ్ ఆఫ్ ఎగ్జామినర్ ను ప్రభుత్వం నియమించినట్లుగాని లేదు. ఆ బోగస్ సర్టిఫికేట్లు నందు ఎక్కడ కూడా ప్రభుత్వ అధికారి సంతకం కానీ, సీలు కానీ లేవు వాళ్ల సంస్థ డైరెక్టర్లు సంతకాలు చేసి ఇచ్చారని తెలిపారు.స్వతంత్ర ప్రతిపత్తి గల యూనివర్సిటీ మాదిరి వాళ్ల కుండే అధికారాలు ఏమిటి? సర్వీస్ రూల్స్ కు విరుద్ధంగా వాళ్లంతా సెల్ఫ్ స్టైల్ ఫ్యాబ్రికేటెడ్ సర్టిఫికెట్లు పొందిన వారిని ఆలోచించకుండా అధికారులు వాళ్ళ యొక్క సర్వీస్ను రెగ్యులరైజ్ చేసినారు. అలాగే జత పరిచిన పత్రాలు నెంబర్ రెండు మరియు మూడు సూచించిన విధంగా మున్సిపల్ శాఖలో ఇదే నాలుగు శిక్షణ సంస్థలకు చెందిన అభ్యర్థులపై చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు, అదే శిక్షణ సంస్థలు అక్కడ బోగస్ అయినప్పుడు, మరి వైద్య ఆరోగ్యశాఖలో మాత్రం, ఒరిజినల్ ఎలా అవుతాయి? అనేది గమనించాలని కోరారు. గౌరవ విజిలెన్స్ %డ% ఎన్ఫోర్స్మెంట్ డిపార్ట్మెంట్ వారు విచారణ జరిపి చాలా ఫైండింగ్స్ ని అఫ్రిషియల్ రిపోర్ట్ ద్వారా ప్రభుత్వానికి తెలపడం జరిగిందని ,అయితే వైద్య ఆరోగ్యశాఖ ఇంతవరకు చర్యలు తీసుకోలేదని ఆందోళన వ్యక్తం చేశారు.అందుకు తగిన ఆధారాలు అన్నియు జత పరిచిన పత్రాలు నెంబర్ ఒకటి నుంచి 9 వరకు అన్ని ఆధారాలు సమర్పించడం జరుగుతున్నదని,బాధ్యతాయుతమైన తమరికి ఫిర్యాదు చేయటం జరుగుతున్నదని ,బోగస్ సర్టిఫికేట్లు బాదితులమైన మాపై దయవుంచి రెగ్యులర్ చేయబడిన మల్టీ పర్పస్ హెల్త్ అసిస్టెంట్ల (మెల్) యొక్క సర్టిఫికెట్లును పైన తెలిపిన కోణాల దృష్ట్యా, పత్రాల ఆధారంగా అన్ని విషయాలను దృష్టిలో ఉంచుకొని వెరిఫికేషన్ చేస్తూ యస్.యస్.సి , ఇంటర్మీడియట్, శానిటేషన్ డిప్లమో సర్టిఫికెట్స్, డిప్లమో యొక్క స్టడీ సర్టిఫికెట్స్, మరియు ప్లేస్ ఆఫ్ స్టడీ, క్షుణ్ణంగా పరిశీలించి, ఎడ్యుకేషన్ యాక్ట్ ప్రకారం, బోగస్ సర్టిఫికెట్లతో ఉద్యోగాలు చేయుచున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటూ, వారికి కొమ్ము కాస్తూన్న అధికారులపై తగువిధంగా న్యాయపరమైన,చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సిందిగా ప్రార్థిస్తూ, నిజంగా శిక్షణ పొందిన, జెన్యూన్ సర్టిఫికెట్లు గలవారికి అన్యాయం జరగకుండా కాపాడాలని, ప్రభుత్వ పెద్దలైన తమరికి ఫిర్యాదు చేయడం జరుగుతున్నదని తెలిపారు, వీలైనంత అత్యంత త్వరగా, విచారణ జరిపి మాకు న్యాయం చేయగలరని ప్రార్థిస్తున్నాట్లు వారు తెలిపారు.అలాగే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వైద్య ఆరోగ్యశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ గారికి ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జనరల్ అడ్మినిస్ట్రేషన్ (విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్) డిపార్ట్మెంట్ వారు నివేదించిన అగ్రిసియల్ రిపోర్ట్ సిఫార్సులు మేరకు ఆంధ్రప్రదేశ్ విద్యా చట్టం, 1982, ఆంధ్రప్రదేశ్ విద్యా (సవరణ) చట్టం, 1987 మరియు ఆంధ్రప్రదేశ్ విద్యా సంస్థల (అడ్మిషన్ల నియంత్రణ మరియు) నిబంధనలను అనుసరించి ఆ నాలుగు బోగస్ సంస్థలు అనుమతులు పొందలేదని వెంటనే అదనపు అఫిడవిట్లును కోర్టు నందు దాఖలు చేయాలని, ఆరోగ్య వైద్య మరియు కుటుంబ సంక్షేమ (జె 2) శాఖ సంబంధిత అధికారులను ఆదేశించడం జరిగిందని తెలిపారు. అలాగే ఆంధ్రప్రదేశ్ క్యాపిటేషన్ రుసుము నిషేధం చట్టం, 1983 నియమాలు పాటించలేదని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌరవ హైకోర్టు లో రిట్ పిటిషన్ నెంబర్ 15722/2008, పెండింగ్ లో ఉందని, గౌరవనీయమైన హైకోర్టులో పేర్కొన్న రిట్ పిటిషన్ను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని, ఉద్దేశ పూర్వక ఎగవేత దారులకు ప్రయోజనం చేకూర్చడానికి చాలా కాలంగా పెండింగ్లో ఉంచబడిన ఈ కేసు తుది నిర్ణయం తీసుకోవడానికి తక్షణ చర్యలు తీసుకోవాలని, అలాగే ఆంధ్రప్రదేశ్ సిఐడి ఆదనపు డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ విజయవాడ పెండింగ్లో ఉన్న క్రిమినల్ పిటిషన్ నెంబర్ 13254/20016 మరియు క్రిమినల్ పిటిషన్ నెంబర్ 15898/2014, మరియు డైరెక్టర్, కాలేజ్ ఆఫ్ మెడికల్ టెక్నాలజీ, ఒంగోలు పైన ఉన్న ఎఫ్ఐఆర్ మరియు చార్జిషీట్లను సిఆర్ నెం.58/98 మరియు సిఆర్ నెం 7/2007 సులభతరం చేయడానికి, సమస్యపై తుది నిర్ణయం తీసుకోవడానికి మరియు అనవసరంగా దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న విషయానికి ముగింపుకు తీసుకురావడానికి తక్షణ చర్యలు తీసుకోవాలని నివేదించినట్లు తెలిపారు.అదే విదంగా ఉమ్మడి రాష్ట్రాలకు సంబంధించి తెలంగాణ హైకోర్టులోని రిట్ పిటిషన్: 38060/2013 లోను మరియు ఇతర ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో బోగస్ సంస్థలు, బోగస్ సర్టిఫికేట్ దారులు వేసిన రిట్ పిటిషన్లు, రాష్ట్ర ప్రభుత్వం ఉన్నతాధికారులపైన వేసిన కంటెంట్మెంట్ ఆఫ్ కోర్టు ఆర్డర్ కేసులను శీఘ్రంగా ముగించడానికి ప్రభుత్వం బోగస్ సర్టిఫికేట్లు నిషేధించి ఏరివేయాలని వారు కోరారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖలో ప్రభుత్వ అనుమతులు లేని (బోగస్) శిక్షణ సంస్థల పేరుతో చెలామణీలో ఉన్న మల్టీ పర్పస్ హెల్త్ అసిస్టెంట్ (మెల్) బోగస్ సర్టిఫికేట్లును నిషేదించి వెంటనే ఏరివేయాలని, 22 సంవత్సరల నుండి ఎదురు చూస్తున్న ప్రభుత్వ శిక్షణ సంస్థలందు శిక్షణ పొందిన నిజమైన(జెన్యూన్) సర్టిఫికేట్లు గలవారికి వెంటనే రెగ్యులర్ చేయాలని వేడుకొంటున్నట్లు తెలిపారు.

# సంక్షోభంలోనూ సంక్షేమ ఫలాలు అందించగల సమర్థ ప్రభుత్వం ఎన్డీయే ప్రభుత్వం



సుండుపల్లి రాయల్ జర్నలిజం సెప్టెంబర్ 23: రాజంపేట నియోజకవర్గం సుండుపల్లె మండలంలిగుండ్లపల్లెలో జరిగిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న రాజంపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ సుగవాసి బాలసుబ్రమణ్యం ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చుకుంటూ ముందుకు వెళ్తాము. వంద రోజుల్లో పెంచిన పింఛన్లు, ప్రభుత్వ ఉద్యోగులకు సకాలంలో జీతాలు, అన్న క్యాంటీన్లు, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, మెగా డీఎస్సీ వంటి ప్రజా ప్రయోజన కార్యక్రమాలను నిర్వహించాము.ఇది మంచి ప్రభుత్వం.. ప్రజల మంచి కోరే ప్రభుత్వం.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ఇది మంచి ప్రభుత్వం" రాజంపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ సుగవాసి బాలసుబ్రమణ్యం ఈకార్యక్రమంలో మండల టీడీపీ నాయకులు, జనసేన మరియు బీజేపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

# బ్రిటాలియన్ దగ్గర కలవర్ట్ ను ఢీ కొన్న స్కూటర్ వ్యక్తి మృతి



సిద్దవటం రాయల్ జర్నలిజం సెప్టెంబర్ 23: సిద్ధవటం మండలం బెటాలియన్ కలవర్టును ఢీకొని సమీపాన అయ్యప్ప స్వామి గుడి వద్ద కడప సిద్ధవటం ప్రధాన రహదారి నందు భాకరాపేట నుండి ద్విచక్ర వాహనంలో అతి వేగంలో వస్తూ47876 కలవర్టును ఢీకొని అక్కడికక్కడే మృతి తిందాడు ఘటన స్థలానికి పోలీసులు చేరుకొని వివరాలు సేకరిస్తున్నారు

# ఇది మంచి ప్రభుత్వం మన అందరి ప్రభుత్వం

## తంబళ్లపల్లి తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి దాసరిపల్లి జయచంద్రరెడ్డి

బి కొత్తకోట (కురబలకోట )రాయల్ జర్నలిజం:-తంబళ్లపల్లె నియోజకవర్గం పి టి ఎం మండలం కాట్నగల్లు గ్రామం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు పూర్తి అయి అభివృద్ధి సంక్షేమంతో దూసుకుపోతున్న సందర్భంగా ముఖ్యమంత్రి ఆదేశాలతో రాష్ట్రవ్యాప్తంగా ప్రతి సచివాలయ పరిధిలో టిడిపి జనసేన కూటమి నాయకులు కార్యకర్తలు మరియు ప్రభుత్వ అధికారులతో కలసి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల అమలు గురించి ఇంటింటా తెలియజేస్తూ మన మంచి ప్రభుత్వం మన అందరి ప్రభుత్వం" అనే నినాదంతో కరపత్రాల ద్వారా ప్రచారం చేసే కార్యక్రమాన్ని తంబళ్లపల్లి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ దాసరిపల్లి జయచంద్రారెడ్డి కాట్నగల్లు గ్రామమునందు టిడిపి జనసేన బిజెపి కూటమి నాయకులు కార్యకర్తల వివిధ శాఖల ప్రభుత్వ అధికారులతోకలసి ప్రారంభించారు. "మన మంచి ప్రభుత్వం మన అందరి ప్రభుత్వం" గ్రామసభ లో జయ చంద్రారెడ్డి మాట్లాడుతూ తంబళ్లపల్లి నియోజకవర్గం లో ప్రజా సమస్యల పరిష్కారానికి గ్రామసభలు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయని గ్రామసభల ద్వారా ప్రతి ఒక్కరి సమస్య తెలియజేసే అవకాశం ఉంటుందని తద్వారా అధికారులు మన అధికార కూటమి నాయకులు సమన్వయంతో గ్రామాల అభివృద్ధికి ముందుకు వెళ్లేందుకు ఉపయుక్తంగా ఉంటుందని గ్రామాల అభివృద్ధికి తాను అధినేత ఆశీస్సులతో శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని గ్రామాల్లో నెలకొన్న ప్రధానమైన సమస్యలు త్రాగునీరు విద్యుత్ సౌకర్యం మురికి నీటి కాలువలు సిమెంటు రోడ్లు మరియు రైతులకు రైతు కూలీలకు సంబంధించిన సమస్యలపై ప్రధానంగా దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని అధికారులను కోరారు. ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాల్సిన బాధ్యత మీ మీద ఉందని గత ప్రభుత్వంలో ఏకపక్షంగా నిర్ణయాలు జరిగాయి వాటి వల్ల ప్రజలకు సంక్షేమ పథకాలు అందలేక చాలా అన్యాయం జరిగింది ఇప్పుడు మన



ప్రజా ప్రభుత్వంలో అలాంటి పరిస్థితి ఉండదు ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుంది ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్ పథకాలను ప్రతి ఒక్కటి ఆమలు చేసేందుకు మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సిద్ధంగా ఉన్నారని అవే కాక ఇతర అనేక సంక్షేమ పథకాలు ఆమలు శరవేగంతో జరుగుతున్నాయి దీనికి అధికారుల తోడ్పాటు చాలా అవసరము ముఖ్యంగా 2014లో టిడిపి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వివిధ అభివృద్ధి పనులు చేపట్టిన కార్యకర్తలకు నాయకులకు తర్వాత వచ్చిన ప్రభుత్వం బిల్లులు ఈయకుండా కక్షపూరితంగా వ్యవహరించింది. ఇప్పుడు వాటన్నిటిని మన గౌరవ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుపోయాము ప్రతి ఒక్కరికి కూడా న్యాయం జరుగుతుంది ఇందులో ఎవరు అపోహ పడాల్సిన పనిలేదని కార్యకర్తలకు నాయకులకుమనోధైర్యాన్ని కల్పించారు త్వరలో గృహ నిర్మాణ కార్యక్రమాలు కూడా ప్రారంభమవుతావని ఇల్లు లేని పేదలు ఎవరైనా ఉన్నా వారికి ఇల్లు కట్టించే బాధ్యత మన ప్రభుత్వం తీసుకుంటుందని, మన ప్రాంతంలో అతి త్వరలో సాగునీటి సమస్యలు త్రాగునీటి సమస్యలు కూడా తీరుతాయని ముఖ్యంగా హంద్రీనీవా కాలువ వెడల్పు చేసే కార్యక్రమాన్ని మన ప్రభుత్వం చేపడుతుంది. ఆ తర్వాత నీటి సమస్య ఉండే ప్రసక్తే ఉండదు అప్పుడు గ్రామాలలో 90 శాతానికి పైగా నీటిపారుదల కు చేరి విరివిగా వ్యవసాయ కార్యక్రమాలు చేసుకునే అవకాశం మన నియోజకవర్గ ప్రజలకు లభిస్తుందని మన మంచి ప్రభుత్వం మనందరి ప్రభుత్వం మీ ఆశీస్సులతో ముందుకు వెళుతుందని గ్రామాల్లో ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేస్తానని సభ ముఖంగా తెలియజేశారు. గ్రామస్తులు వారికి సంబంధించిన సమస్యలను గ్రామసభలో విన్నవించారు. తక్షణమే స్పందించిన జయచంద్ర రెడ్డి గ్రామంలో ఉన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఇంకనూ ప్రధానంగా గత ప్రభుత్వంలో వృద్ధాప్య వికలాంగుల వితంతు పెన్షన్లు అంగన్వారికి కూడా రేపు నెల నుంచి గ్రామసభ ద్వారా పరిష్కరించబడతాయని ఈ ప్రజా ప్రభుత్వంలో ఏ ఒక్క సమస్య వెనుకబడుదని అన్నింటికీ పరిష్కారం దొరుకుతుందని గ్రామ ప్రజల హర్షద్వానాల మధ్య వెల్లడించారు. అదేవిధంగా కాట్నగల్లో నుంచి గ్రామాల వైపుగా బస్సు సౌకర్యం కూడా కల్పిస్తానని హామీ ఇచ్చారు మరియు ట్రాన్స్ఫారం ఏర్పాటుకై తక్షణమే విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి అమలుపరిచే విధంగా చర్యలు తీసుకుంటానని వెల్లడించారు. మన యువత మరియు ఇతర రాష్ట్రాలకు వెళ్లి అక్కడ ఉన్న పారిశ్రమల్లో పనిచేస్తున్న తంబళ్లపల్లి నియోజకవర్గ ప్రజలకు ఇక్కడే మన నియోజకవర్గంలోనే పారిశ్రమలో ఏర్పాటు చేసి అందులో ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా చేస్తాను అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తంబళ్లపల్లి నియోజకవర్గ సమన్వయకర్త సీడ్ మల్లికార్జున నాయుడు రాష్ట్ర తెలుగుదేశం కార్యనిర్వహక కార్యదర్శి పర్వీన్ తాజ్ , ప్రభుత్వాధికారులు ,టిడిపి రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి తులసీదర్ నాయుడు , కట్టా సురేంద్ర నాయుడు ,మల్లెల సర్పంచ్ శ్రీకంఠారెడ్డి, పోతుపేట సర్పంచ్ చిన్నప్ప రెడ్డి .సదం సర్పంచ్ ముని వెంకట్. దేవప్ప కోట సర్పంచ్ సురేష్. సింగిల్ విండో సంపత్తి కోట కిట్టన్న. భాస్కర్ రెడ్డి, బిజెపి నాయకులు శంకర,ఎక్స్ సర్పంచ్ ఎర్రగుడి సురేష్, మార్కెట్ ఎక్స్ వైస్ చైర్మన్ కె.వి రమణ,మస్తాన్ రెడ్డి. చంద్రమోహన్ రెడ్డి. రామానుజులు .లోక్ నాథ్ రెడ్డి. శివరాం .చిటిక శివారెడ్డి. స్థానిక ప్రజలు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని విజయవంతం చేయండి



రామసముద్రం సెప్టెంబర్ 23 రాయల్ జర్నలిజం . ప్రతి మంగళవారం బుధవారం పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్నట్లు వ్యవసాయ శాఖ అధికారి మోహన్ కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. పశు వైద్య శాఖ,ఉద్యానవన శాఖ, పట్టు పరిశ్రమ శాఖ అధికారులు ఒక్కొక్క రోజు రెండు రైతు సేవ కేంద్రాలలో పొలాలను సంరక్షించి సాగు ఖర్చు తగ్గించి అధిక దిగుబడులు సాధించుటకు అవసరమైన సాంకేతిక ఆధునిక సలహాలు సూచనలు ఇస్తారని తదుపరి సమావేశం నిర్వహించి రైతులకు ఉన్న సందేహాలు తొలగుతాయని తెలిపారు. అవకాశం రైతుల సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# కల్తీ నెయ్యి చేసిన దోషులను శిక్షించాలని ....కూటమి నాయకులు



కురబలకోట రాయల్ జర్నలిజం:-సోమవారం ముదివేడు పోలీస్టేషన్ లో రూరల్ సి ఐ,ఎస్ ఐ దిలీప్ కుమార్ కు తిరుమలలో జరిగిన నెయ్యి కల్తీ విషయంలో దోషులను పట్టుకొని శిక్షించాలని ఎన్ డి ఏ బీజేపీ తరపున కూటమి నాయకులు మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా కూటమి నాయకులు మాట్లాడుతూ తిరుమలలో జరిగిన అపవిత్ర చేసిన దోషులను త్వరలో పట్టుకొని వారికి కఠిన శిక్ష విధించాలని ముదివేడు పోలీసులను కోరారు. ఈ కార్యక్రమంలో బాబాజాన్, చిన్నప్ప,సోమశేఖర్ కంటే వారిపల్లి ,సురేంద్ర యాదవ్, రాజారెడ్డి,ప్రసన్నకుమార్, వేణుగోపాలరెడ్డి, సిరాజ్,కృష్ణారెడ్డి, అర్షి,నరసింహులు, భరత్, హరి,కరుణాకర్ రెడ్డి,మారపరెడ్డి, భాస్కర్ రెడ్డి, దివాకరరెడ్డి,కుమార్,వెంకటేష్, జనార్ధన పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే షాజహాన్ భాషను మర్యాదపూర్వకంగా కలిసిన సమత సైనిక్ దళ్ బృందం



రామసముద్రం. సెప్టెంబర్ 23 రాయల్ జర్నలిజం. రామసముద్రం సమతా సైనిక దళ్ బృందం మదనపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే షాజహాన్ భాషను మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యే షాజహాన్ భాషకు వినతి పత్రం అందజేసి అంబేద్కర్ పవన్ మంజూరు చేయాలని అడగగా ఎమ్మెల్యే షాజహాన్ భాష సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సమతా సైనిక్ దళ్ అధ్యక్షుడు జయరాజు,జనరల్ సెక్రటరీ రామంజులు,వైస్ ప్రెసిడెంట్ బాలాజీ,ట్రెజరర్ శివశంకర, జాయింట్ సెక్రెటరీ,రమణ,నాగరాజు,సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# డ్వాక్రా సంఘాల బలోపేతానికి ప్రభుత్వం విశేష కృషి

రాయల్ జర్నలిజం రాయచోటి, సెప్టెంబర్ 23-డ్వాక్రా సంఘాల బలేపోవటానికి ప్రభుత్వం విశేష కృషి చేస్తొందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం రాయచోటి పట్టణంలోని ఆర్టిసి బస్టాండ్ సమీపంలో నూతనంగా ఏర్పాటుచేసిన మెప్మా అర్బన్ మార్కెట్ ను రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ. ప్రభుత్వం డ్వాక్రా సంఘాల బలపటానికి విశేష కృషి చేస్తుందని గతంలో డ్వాక్రా సంఘాలకు ఇచ్చే రుణాలను ఐదు నుండి 10 లక్షల వరకు పెంచడం జరిగిందన్నారు. డ్వాక్రా మహిళలు ఉత్పత్తి చేసే బ్యాగులు, తిను బండారాలు తదితర వస్తువులను మెప్మా అర్బన్ మార్కెట్ ద్వారా విక్రయించుకుని ఆర్థిక అభివృద్ధి చెందాలన్నారు. డ్వాక్రా సంఘాలు ఉత్పత్తి చేసే వివిధ రకాల ప్రోడక్ట్స్ ను నెలలో రెండు రోజులపాటు మెప్మా అర్బన్ మార్కెట్ నందు విక్రయించుకునేందుకు మెప్మా అర్బన్ మార్కెట్ సెంటర్ ను ప్రారంభించడం సంతోషించదగ్గ సంతోషించదగ్గ విషయమన్నారు. నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరిని డ్వాక్రా సంఘాలలో చేర్పించి సంఘాల బలోపేతానికి డ్వాక్రా సభ్యులు కృషి చేయాలన్నారు.



# కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలు మానుకోవాలి..



రాయల్ జర్నలిజం రాయచోటి సెప్టెంబర్ 23 : కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలు మానుకోవాలని కార్మిక రైతు సంఘాల నేతలు సిఐటీ యు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ రామాజులు రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వంగిమళ్ళ రంగారెడ్డి లు పేర్కొన్నారు. సెప్టెంబర్ 23 సోమవారం స్థానిక రెవెన్యూ కార్యాలయం ఆవరణలో అంబేద్కర్ ఫ్లెక్సీ వద్ద బ్లాక్ డే సందర్భంగా కార్మికులను కట్టు బానిసరిగా మార్చేటువంటి విధానాలను రద్దు చేయాలని ప్లకార్డులు చేతబట్టి నిరసనలతో ధ్వజమెత్తారు అదేవిధంగా వ్యవసాయ రంగంలో మూడు నల్ల చట్టాలను తీసుకువచ్చి రైతు పొలంలో రైతే కూలిగాపని చేసే పరిస్థితి తీసుకొచ్చి కార్పొరేట్ వ్యవసాయానికి రెడ్ కార్పెట్ పరుస్తూ తద్వారా అధిక ధరలతో ఆహార భద్రత సమస్యకు కారణమవుతున్నదని విమర్శించారు. మరోవైపు ప్రభుత్వ రంగ పరిశ్రమలు ప్రైవేట్ చేస్తూ వెనుకబడిన వర్గాల రిజర్వేషన్ లకు మంగళ%శీ% పాల్పడుతున్నదని ఆరోపించారు. వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఆపాలన్నారు. మత తత్వ కార్పొరేటీకరణ వలన దేశం లో అసమానతలు పెరిగి నిత్యం ఘర్షణలతో సాంఘిక భద్రత ఉండదన్నారు. మహిళల మీద నిత్యం దాడుల నివారణకు పటిష్ట చర్యలు తీసుకోలేక పోతున్న నేపథ్యం లో జరుగుతున్న బ్లాక్ డే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు చెంప పెట్టు లాగా భావించాలని ప్రజనీకాన్ని కోరారు. కార్మికులు రైతులు ప్రజల మీద నిత్యం భారాలు వేస్తూ కార్పొరేట్ సంక్షేమం కొరకు పనిచేస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాలు రద్దు చేసేంతవరకు నిరవదిక పోరాటాలు వివిధ రూపాలలో చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమం లో రైతు నాయకులు ఈశ్వరయ్య జనకయ్య కార్మిక నాయకులు మాధవయ్య ఆంజనేయులు రమేష్ వాసు లు పాల్గొన్నారు.

# ప్రభుత్వం వ్యవసాయ అభివృద్ధికి విశేష కృషి

## మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

రాయల్ జర్నలిజం,రామాపురం,సెప్టెంబర్ 23:-వ్యవసాయ అభివృద్ధికి ప్రభుత్వం విశేష కృషి చేస్తుందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం రామాపురం మండలంలో నిర్వహించిన "ఇది మంచి ప్రభుత్వం" ప్రజాదర్బార్ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది పోస్టర్ను మంత్రి మండపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ.... రైతుల సంక్షేమమే తమ ధ్యేయంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యవసాయ అభివృద్ధికి విశేష కృషి చేస్తున్నారన్నారు. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చటానికి రాష్ట్ర ప్రభుత్వం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. పొలం పిలుస్తోంది కార్యక్రమం మంగళవారం మరియు బుధవారాలు ఉదయం ఒక గ్రామం సాయంత్రం ఒక గ్రామంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఉదయం 8:30 నుంచి 10:00 గంటల వరకు వ్యవసాయ క్షేత్ర సందర్శన, 10:00 నుంచి 12:00 గంటల వరకు గ్రామ సభ, అలాగే మధ్యాహ్నం




రెండు నుంచి నాలుగు గంటల వరకు గ్రామసభ నాలుగు నుంచి 5:30 గంటల వరకు వ్యవసాయ క్షేత్ర సందర్శన చేయడం జరుగుతుందని రైతులు పొలం పిలుస్తుంది కార్యక్రమంలో పాల్గొని తమ సందేహాలను వ్యవసాయ అధికారులకు తెలియజేసి నూతన వ్యవసాయ పద్ధతులను పాటించి రైతులు అభివృద్ధి చెందాలన్నారు.

# Glorious Hindu Ganapati immersion



Amarapuram Royal Journalism September 23: 42nd Sri Varasiddhi celebrated at Old Panchayat in town Under the auspices of Vinayaka Seva Samithi, various special puja programs were held for the last 16 days with devotion to the statue of Shri Ganesh, which was consecrated as part of the Hindu Ganapati festival on the occasion of Vinayakachavithi festival.Later, a huge Ganesh statue was placed specially with the help of a crane and a huge procession was taken out in the city streets with dance performances by DJs and women with Haratulas. The dance performances by the women and youths of Kerala impressed the people.Later, a huge Ganesh statue was placed specially with the help of a crane and a huge procession was taken out in the city streets with dance performances by DJs and women with Haratulas. The dance performances by the women and youths of Kerala impressed the people.For thousands of devotees and people who participated in the immersion ceremonies, under the auspices of the Hindu Maha Ganapati Utsav Committee, a huge amount of food and prasadam was taken.Madakasira Rural CI Raj Kumar, Amarapuram in-charge, Gudibanda SI Muni Pratap, local ASI Ramangineu and their police personnel will maintain tight security as part of precautionary measures to prevent any untoward incident on the occasion of Shri Ganesh immersion. Swami calmly immersed them.

# Hindu Ganapati Laddu Auction



AMARAPURAM Royal Journalism September 23 : Shri Hindu Ganapati Nimajjanam program in Madakasira Constituency Amarapuram mandal center was held grandly in the middle of thousands of devotees on Monday midnight.On this occasion, the family members of Amarapuram SM Bakery head Ravikumar distributed laddu prasadam for Rs. 50,000 in the auction and reduced by singing a song. Similarly, the family members of Bandappa Veera Ketaraya got the second laddu for 24 thousand by singing a song.Also 50 rupees Swami's necklace was given by Kishore, Head of Rajyalakshmi Electrical Store, Amarapuram Rs. Hanumantha Raju, the secretary of Hindu Ganapati, said that he got the song for 70,000.Later Madakasira CI Rajkumar was honored in a grand manner by covering his staff with a shawl and garlanding them. On this occasion, a large-scale food donation program was organized for devotees from 11 panchayats of the mandal and devotees from nearby Karnataka state.

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

# రోడ్డు ప్రమాదంలో మహిళకు గాయాలు



సిద్ధవటం రాయల్ జర్నలిజం సెప్టెంబర్23: సిద్ధవటం మండలం జే ఎం జే కాలేజ్ ఫారెస్ట్ చెక్ పోస్ట్ సమీపంలో సోమవారం ఉదయంబద్వేల్ గ్రామానికి చెందిన నాగరత్నమ్మ,(35) బస్సు దిగి రోడ్డు దాటుతుండగా ఒంటిమిట్ట మండలం సాల బాద్ గ్రామానికి చెందిన ప్రదీప్(35) ద్విచక్ర వాహనం వేగంగా వచ్చి తగలడంతో మహిళకు బలమైన గాయం తగిలింది స్థానికులు గాయపడిన మహిళకు ద్విచక్ర వాహనదారానికి ఆటోలో మెరుగైన వైద్యం కోసం కడప రిమ్స్ తరలించారు ఘటన స్థలానికి హైవే పెట్రోలింగ్ పోలీసులు చేరుకొని విచారించారు

# మంత్రి నిమ్మల రామానాయుడుని కలిసిన కన్వీనర్ సిద్ధ, నాయకులు



రాయల్ జర్నలిజం ములకలచెరువు సెప్టెంబర్ 23 : రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుని సోమవారం మండల టిడిపి అధ్యక్షులు పాలగిరి సిద్ధ, రమణలు కలిశారు. మంత్రి హంద్రీనీవా కాలువలు పరిశీలనలో భాగంగా జిల్లాకు విచ్చేసి ఆదివారం రాత్రి హార్సిలీ హిల్స్ లో బస చేశారు. సోమవారం ఉదయం హార్సీ హిల్స్ నుంచి బయలుదేరి కాండ్లమడుగు క్రాస్ రాగా నియోజకవర్గంలోని పలువురు తెదేపా నాయకులు కార్యకర్తలతో పాటు మండల కన్వీనర్ సిద్ధ మంత్రికి పుష్పగుచ్చం అందజేసి సన్మానించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో నెలకొన్న పరిస్థితులను మంత్రికి తెదేప నాయకులు వివరించారు. గత వైకాపాలనలో తెదేపా నాయకులు పై కేసుల్లో నమోదు చేయడం జరిగిందని మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. ఈ కార్యక్రమంలో తెదేప నాయకులు కేశవులు, చెన్న కృష్ణ, సోమశేఖర్, సుబ్బి నాయుడు, నాగమలప్ప, సుదర్శన్ రెడ్డి, జెసిబి సుధాకర్ నాయుడు, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

# సిఐ మహబూబ్ భాషా ను సత్కరించిన ట్రాఫిక్ సిఐ..



రాయల్ జర్నలిజం (రాయచోటి) సెప్టెంబర్ 23: గతంలో ట్రాఫిక్ సిఐ గా విధులు నిర్వహించిన మహబూబ్ భాషా ను ప్రస్తుతం ఇక్కడ బాధ్యతలు చేపట్టిన పట్టణ ట్రాఫిక్ సిఐ విశ్వనాధ రెడ్డి ఘనంగా సత్కరించారు విజయ వాడ ఇంటలిజెన్స్ కు బదిలీ కావడం పట్ల ఆయనను అభినందించారు ఈ కార్యక్రమం లో ఏ ఎస్ ఐ జోసెఫ్, పోలీసులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చెన్నూరులో రెచ్చిపోతున్న గ్రామ సింహాలు( కుక్కలు)



చెన్నూరు, రాయల్ జర్నలిజం,సెప్టెంబర్,23: మండల కేంద్రమైన చెన్నూరు గ్రామపంచాయతీ పరిధిలో పలు ప్రాంతాల్లో గ్రామ సింహాలు( కుక్కలు) కోళ్లు పశువులపై దాడి చేస్తూ భయభ్రాంతులు గురి చేస్తున్నాయి. చెన్నూరు లోని భవాని నగర్. మెయిన్ రోడ్డు. కొత్త రోడ్డు. లక్ష్మీ నగర్. కొత్త గాంధీనగర్. అరుంధతి నగర్. బెస్త కాలనీ పలు ప్రాంతాల్లో కుక్కల బెడద తీవ్రంగా ఉంది. ఆయా ప్రాంతాల్లో ప్రజలు కోళ్లు పెంచుకుంటుండగా వాటిపై ఊపమ్మడిగా దాడి చేసి నోట కరచుకొని వెళ్ళిపోతున్నాయి. కొన్నిచోట్ల కుక్కలు పశువుల పైన కూడా దాడి చేస్తున్నాయి. చిన్న పిల్లలపై ఎక్కడ దాడి చేస్తాయేనున్న భయంతో పిల్లల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. ఇటీవలి కాలంలో కుక్కల బెడద తీవ్రంగా ఉంది. వీటికన్నా కోతులే నయమని ప్రజలు విచారం వ్యక్తం చేస్తున్నారు. చెన్నూరులో కుక్కల బెడద నివారణకు గ్రామపంచాయతీ అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు. ఈ మేరకు పలువురు కుక్కలు బెడద నివారించాలని పలుసార్లు అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. ఇప్పటికైనా కుక్కల నివారణ కోసం అధికారులు చర్యలు తీసుకోవాలని చెన్నూరు గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# ప్రజల సమస్యలను పరిష్కరించడంపై అధికారులు శ్రద్ధ చూపాలి: జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి



రాయల్ జర్నలిజం ( బాపట్ల ) సెప్టెంబర్ 23: ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం సోమవారం స్థానిక కలెక్టరేట్లో జరిగింది. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన బాధితులు వినతి పత్రాల ద్వారా తమ సమస్యలను కలెక్టర్ దృష్టికి తెచ్చారు. తన పరిధిలోని వాటికి జిల్లా కలెక్టర్ తక్షణమే పరిష్కార మార్గం చూపుగా, కొన్నిటిని పరిశీలన, మరికొన్నిటిని విచారించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మిగిలినవి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. పీజీఆర్ఎస్ లో 146 అర్జీలు నమోదయ్యాయి. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజల నుంచి వచ్చిన అర్జీలను నాణ్యతతో పరిష్కరించాలని కలెక్టర్ చెప్పారు. పీజీఆర్ఎస్ కు ప్రాధాన్యతగా తీసుకోవాలన్నారు. ఇప్పటివరకు 191 అర్జీలు పునరావృతం అయ్యాయన్నారు. పరిష్కారంలో నాణ్యత లోపించడంతోనే పునరావృతం అవుతున్నాయని అధికారులను హెచ్చరించారు. పీజీఆర్ఎస్ పై అధికారులలో నిర్లిప్తత ఉండరాదన్నారు. అధికారులు చిత్తశుద్ధితో పనిచేస్తేనే మంచి ఫలితాలు వస్తాయన్నారు. ప్రజలనుంచి సంతృప్తి స్థాయి పెరుగుతుందని స్పష్టం చేశారు. స్వర్ణాంధ్ర 2047 విజన్ కొరకు ప్రతి ఒక్కరు చిత్తశుద్ధితో పనిచేయాలని కలెక్టర్ తెలిపారు. ఈనెల 30వ తేదీన జిల్లాస్థాయి ప్రణాళిక రూపొందిస్తామన్నారు. స్వర్ణాంధ్రలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని ఆయన సూచించారు. ప్రజల అభిప్రాయాలు, సూచనలు, సలహాలు స్వీకరించడానికి క్యూఆర్ కోడ్ అందుబాటులోకి తెచ్చామన్నారు. స్కానింగ్ చేసిన వెంటనే 11 రకాల ప్రశ్నలు ప్రత్యక్షం అవుతాయని, తద్వారా తమ సూచనలను ఆన్ లైన్ లో పొందుపరచవచ్చని వివరించారు. రైల్వే స్టేషన్, బస్టాండ్, ప్రభుత్వ కార్యాలయాల వద్ద ప్రజల కొరకు స్వర్ణాంధ్ర విజన్ ప్రచార పత్రాలు ఉంచాలని కలెక్టర్ తెలిపారు. స్వర్ణాంధ్ర 2047 విజన్ క్యూ ఆర్ కోడ్ పత్రాలు సచివాలయాల ద్వారా ప్రతి కుటుంబానికి చేరవేయాల్సిన బాధ్యత యంత్రాంగంపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, ఆర్డీవో జి రవీందర్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అర్జీలు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం చూపాలి: జిల్లా ఎస్పీ తుషార్ డూడి



రాయల్ జర్నలిజం ( బాపట్ల ) సెప్టెంబర్ 23 : అర్జీలు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం చూపాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి పోలీస్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ నిర్వహించారు. తమ సమస్యలను వెల్లబుచ్చుకోవడానికి జిల్లా నలుమూలల నుండి 89 మంది ఫిర్యాదుదారులు జిల్లా పోలీస్ కార్యాలయానికి విచ్చేసినారు. ఫిర్యాదుదారుల సమస్యలను విని ఇచ్చిన అర్జీలను పరిశీలించి, వెంటనే సంబంధిత పోలీసు అధికారులతో ఫోన్లో మాట్లాడి ఫిర్యాదుదారుల సమస్యలను చట్ట పరిధిలో విచారించి పరిష్కారం చూపాలని ఎస్పీ ఆదేశించారు. ఎస్పీ పోలీస్ అధికారులతో మాట్లాడుతూ వివిధ సమస్యలతో పోలీస్ కార్యాలయాలకు వచ్చే బాధితులకు భరోసాగా పోలీస్ శాఖ ఉండాలన్నారు. వారి సమస్యలను చట్ట పరిధిలో విచారించి నిర్దిష్ట గడువులోపు పరిష్కారం చూపాలన్నారు. అర్జీలు మరల మరల పునరావృతం కాకుండా పూర్తి స్థాయిలో విచారించి శాశ్వతంగా పరిష్కారం చూపాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ తో పాటు, బాపట్ల డిఎస్పి రామాంజనేయులు ఇతర పోలీసు అధికారులు ఉన్నారు.

# పేదల కడుపు నింపాలన్నదే ప్రభుత్వ లక్ష్యం



రాయల్ జర్నలిజం రాయచోటి, సెప్టెంబర్ 23: రాష్ట్రంలో ఎవరు ఆకలితో అలమటించకుండా పేదల కడుపు నింపాలనదే ప్రభుత్వం యొక్క ముఖ్య ఉద్దేశమని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం రాయచోటి పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ నందు నూతనంగా ఏర్పాటుచేసిన అన్నా క్యాంటీన్ ను రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరితో కలిసి చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ. పేదవారి ఆకలి తీర్చడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు ఎన్నికలలో ఇచ్చిన మాట ప్రకారం తిరిగి అన్నా క్యాంటీన్లు ప్రారంభించడం జరిగిందన్నారు. గతంలో అన్న క్యాంటీన్లకు ఎంతో ప్రాముఖ్యత ఉండేదని అలాంటి అన్న క్యాంటీన్లను గత ప్రభుత్వం తీసివేయడం జరిగిందన్నారు. తిరిగి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అన్న క్యాంటీన్ ప్రారంభించి పేదలు, కూలీల కడుపు నింపడం చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తొలి విడతలో 100 క్యాంటీన్లను ప్రారంభించడం జరిగిందని రెండో విడతలో రాష్ట్రవ్యాప్తంగా 75 అన్న క్యాంటీన్లను ప్రారంభించడం జరుగుతుందన్నారు. ఈ క్యాంటీన్లలో రూ. 5కే ఉదయం ఇడ్లీ, పూరి, ఉప్మా, పొంగల్, చట్నీ, సాంబార్, లంచ్- డిన్నర్లో అన్నం, కూర, పప్పు, సాంబార్, పెరుగు, పచ్చడి ఇస్తారన్నారు. దినసరి కూలీలు, పరిశ్రమలలో పనిచే వారికి అనుగుణంగా రూ. 5 లకే రుచికరమైన బోజనం పెట్టడం ప్రతి ఒక్కరు గర్వించదగ్గ విషయమహాన్నారు. ప్రతి క్యాంటీన్ వద్ద పూటకి 400 మందికి, రోజుకి 1200 మందికి టిఫిన్, మద్యాహ్నం మరియు రాత్రి పూట భోజనం ఉంటుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేద ప్రజలు ఎవరు ఆకలితో పస్తులు ఉండకూడదనే ముఖ్య ఉద్దేశంతో తిరిగి అన్న క్యాంటీన్లను ప్రారంభించడం జరిగిందని దీంతో ప్రతి పేదవాడు మూడు పూటలా భోజనం చేసి సుఖ సంతోషాలతో జీవిస్తారన్నారు. ఇకనుంచి రాష్ట్రంలో ఎక్కడ కూడా ఆకలి కేకలనేటివి ఉండవన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, మున్సిపల్ కమిషనర్, వాసుదేవ్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి గాజుల ఖాదర్ బాషా , టిడిపి,రాయచోటి పట్టణ అధ్యక్షుడు ఖాదరవల్లి, మదన్మోహన్ రెడ్డి ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# తిరుమల ప్రసాదం లడ్డులో కల్తీ కి పాల్పడిన వారి పైన కఠిన చర్యలు తీసుకోవాలి

### శ్రీవారి భక్తుల మనోభావాలు దెబ్బతినకుండా వ్యవహరించాలి: పోతు గుంట రమేష్ నాయుడు



రాయల్ జర్నలిజం (రాజంపేట) సెప్టెంబర్ 23: నేడు రాజంపేటలోని బిజెపి కార్యాలయంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నంద్యాల జిల్లా ఇంచార్జ్ పోతుగుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ కలియుగ ప్రత్యక్ష దైవం ఏడుకొండలవాడ వెంకటరమణ శ్రీనివాసుని ప్రసాదంలో ఉపయోగించే మెయిల్ లో కల్తీ జరిగిందని సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటించడం ఇది గత కొన్ని సంవత్సరాలుగా జరిగిందని చెప్పడం చాలా బాధాకరమైన విషయం కల్తీ కి పాల్పడిన వ్యక్తులను దానికి సహకరించిన నాయకులను సమగ్ర విచారణ జరిపించి కఠినంగా శిక్షించాలని బిజెపి డిమాండ్ చేస్తుంది ఒక లడ్డులోనే కాదు నిత్య అన్న ప్రసాదంలో నాణ్యత లోపించడం అలాగే శ్రీవారి ఈ సమర్పించే నైవేద్యాల్లో జరిగినట్టు కూడా వార్తలొస్తున్నాయి వీటన్నిటి పైన సమగ్ర విచారణ జరపాలని బిజెపి డిమాండ్ చేస్తుంది. బహిరంగ మార్కెట్లో ఒక కేజీ నెయ్యి 800 నుంచి ?1000 అమ్ముతున్నప్పుడు 320 రూపాయలకు కోట్ చేసిన కంపెనీకి ఎలా టెండర్ ఇస్తారని ఆ రేటుకు నాణ్యమైన నెయ్యి ఎలా సరఫరా జరుగుతుందో అధికారులకు తెలియదా దీని వెనక పెద్ద కుట్ర ఉందని ఆ కుట్రను చేదించాలని బిజెపి డిమాండ్ చేస్తుంది. గతంలో పనిచేసినటువంటి ధర్మారెడ్డి గారి పైన చైర్మన్ సుబ్బారెడ్డి పైన కరుణాకర్ రెడ్డి గారి పైన వైయస్ జగన్ ప్రభుత్వం పైన పూర్తిగా సమగ్ర విచారణ జరిపించి దోషుల పైన కఠిన చర్యలు తీసుకోవాలని అలాగే రాబోవు రోజుల్లో ఇటువంటి జరక్కుండా పూర్తి పారదర్శకంగా వ్యవహరించాలని భక్తుల మనోభావాలు దెబ్బతినకుండా చూసే బాధ్యత టిటిడి పాలకమండలి రాష్ట్ర ప్రభుత్వామ్యాన్ని గతంలో ఎన్ని సంవత్సరాల నుంచి ఏ కంపెనీ నుంచి ఏ నై ఎంత నెయ్యి వాడారు ఇప్పటివరకు ఇప్పుడు తీసుకున్న చర్యలు ఏమిటి వీటన్నిటి పైన కూడా ఈవో ప్రజల ముందుకు వచ్చి పూర్తి వివరాలు వెల్లడించాలని ప్రజల మనోభావాలు భక్తుల మనోభావాలు దెబ్బ తినకుండా చూసే వ్యవహారం కూడా టిటిడి తీసుకోవాలని ఈ సందర్భంగా వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి పట్టుకోగల ఆదినారాయణ బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి సూర్యచంద్ర బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి వివి రమణ బిజెపి మండల ఉపాధ్యక్షులు డాక్టర్ రేణు ప్రసాద్ రాజు బిజెపి నాయకులు రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు

# చెన్నూర్ లో భారీ వర్షం. పెన్నా నదిలో పెరుగుతున్న నీటి ప్రభావం



చెన్నూరు, రాయల్ జర్నలిజం,సెప్టెంబర్, 23, బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ధోరణి కారణంగాచెన్నూరు మండలం వ్యాప్తంగా సోమవారం తెల్లవారుజామున 3.30 గంటల నుంచి ఉదయం 6.30.గంటల వరకు భారీ వర్షం కురిసింది. గత ఐదు రోజులుగా పగటిపూట ఉష్ణోగ్రతల పెరిగిపోవడం ప్రజలు ఉక్కపోతతో అల్లాడుతున్న సమయంలో భారీ వర్షం ప్రజలకు ఊరట నిచ్చింది. భారీ వర్షంతో చెన్నూరులో లోతట్టు ప్రాంతాల్లో వర్షపు నీరు చేరింది. చెన్నూరు కొత్త రోడ్డు భవాని నగర్ పలు ప్రాంతాల్లో రోడ్లలో వర్షం నీరు చేరడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. మండల వ్యాప్తంగా భారీ వర్షం49.4. మిల్లీమీటర్లు నమోదైనట్లు మండల తాసిల్దార్. జీవన్ చంద్రశేఖర్ తెలిపారు. పెన్నా నది ఎగువ ప్రాంతంలో భారీ వర్షాలు పడుతుండడంతో కుందు ఇతర నదులు వంకలు నుంచి వస్తున్న వరద నీరు పెన్నా నదిలోకి చేరుతున్నది. సోమవారం సాయంత్రానికి చెన్నూరు వద్ద 13 వేల క్యూసెక్కులు వరద నీరు పెన్నా నది లో ప్రవహిస్తూ దిగువ ఉన్న సోమశిల ప్రాజెక్టులోకి చేరుతున్నది. శ్రీశైలం జలాశయం నుంచి కుందూ నది ద్వారా వదులుతున్న వరద నీరు క్రమిపి తగ్గుముఖం పడుతున్నది. 30 వేల క్యూసెక్కులు వరద నీరు పెన్నా నదిలో ప్రవహించేది. ప్రస్తుతం పెన్నా నదిలో 11 వేలు క్యూసెక్కులు మాత్రమే ప్రవహిస్తున్నది. భారీ వర్షాల కారణంగా పెన్నా నదిలోకి వర్షం నీరు చేరడంతో ప్రస్తుతం 2 వేలు క్యూసెక్కుల నీరు పెన్నా నదిలో నీటి ప్రవాహం పెరిగింది.

# ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం..



రాయల్ జర్నలిజం (రాజంపేట)సెప్టెంబర్ 23: రాష్ట్రంలో ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం మంచి పాలన అందిస్తుందని రాజంపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ సుగవాసి బాలసుబ్రమణ్యంహా అన్నారు. “ఇది మంచి ప్రభుత్వం”హా కార్యక్రమం ఒంటిమిట్ట మండలం మరియు టౌన్లో సోమవారం ప్రారంభించగాహాహా రాజంపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ సుగవాసి బాలసుబ్రమణ్యం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. 100 రోజులు ఎన్డీఏ పాలనలోహా సీఎం చంద్రబాబు నాయుడు అనేక సంక్షేమ పథకాలతో ప్రజల చేత “ఇది మంచి ప్రభుత్వం” అని అనిపించుకుంటుందన్నారు. అవ్వ తాతల పెన్షన్ 4000, వికలాంగుల పెన్షన్ 6000, లక్షలాదిమంది పేదల ఆకలి తీర్చే “అన్న క్యాంటీన్లు”, యువత భవిష్యత్తుకు “మెగాడీఎస్సీ” ప్రజల ఆస్తుల భద్రతకుహా ల్యాండ్ టైటిలింగ్ యాక్టర్ వద్దు,హా వరద బాధితులను ఆదుకోవడం లాంటి అనేక సంక్షేమ కార్యక్రమాలతో ముందుకు సాగుతుందన్నారు. కేంద్రం, రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వాలు ఉన్నాయని ప్రజల కోసమే పని చేస్తున్నాయని తెలిపారు. కార్యక్రమంలో అధికారులు,హా ఎలక్ట్రికల్ క్లాస్ వన్ కాంట్రాక్టర్ రమణ.ఎస్వి రమణ.గజ్జల నరసింహారెడ్డి. బొబ్బిలి రాయుడు. ఎంపీటీసీ సుంకేసుల భాష. చింతరాజుపల్లి రమణ. ప్రతాప్ రెడ్డి వినోద్ రెడ్డి. ముద్దు కృష్ణారెడ్డి కూటమి నాయకులు పాల్గొన్నారు,

# బడుగు బలహీన వర్గాల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యం

### ఎంపీడీవో సుబ్రహ్మణ్యం శర్మ



చెన్నూరు , రాయల్ జర్నలిజం,సెప్టెంబర్ ,23,బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి వారి సంక్షేమానికి ప్రభుత్వం అనేక పథకాలు తీసుకురావడం జరుగుతుందని, ఈ ప్రభుత్వం పేద ప్రజల అభ్యున్నతికి పెద్దపీట వేస్తున్నదని ఎంపీడీవో సుబ్రహ్మణ్యం శర్మ అన్నారు. సోమవారం గ్రామపంచాయతీ ఆవరణలో సర్పంచ్ సిద్దిగారి వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన “ఇది మంచి ప్రభుత్వం ఎందుకంటే” కార్యక్రమంలో ఎంపీడీవో మాట్లాడుతూ, ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు అవుతున్న సందర్భంగా ప్రభుత్వం ఈ వంద రోజులలో చేసినటువంటి అభివృద్ధి సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం ఏర్పడగానే మెగా డీఎస్సీ తో పాటు, పెన్షన్ల పెంపు, అన్నా క్యాంటీన్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇది పేద ప్రజల ప్రభుత్వమని ప్రజలకు మెరుగైన పాలన అందించడంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. రాబోవు రోజులలో ప్రజలకు ఇచ్చిన హామీలను అన్నింటిని అధిగమించడం జరుగుతుందని ఆయన తెలియజేశారు. అలాగే ప్రజా అధికారులు, ప్రజా ప్రతినిధులు ప్రజలకు అన్నివేళలా అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించే దిశగా ప్రయత్నం చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్ కో ఏఈ రామలింగారెడ్డి. కార్యదర్శి రామ సుబ్బారెడ్డి, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కల్లూరు విజయభాస్కర్ రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఇంది రెడ్డి శివారెడ్డి, గుమ్మల్ల మల్లికార్జున రెడ్డి, ఆకుల ప్రసాద్ బాబు, షబ్బీర్, గ్రామ సచివాలయ సిబ్బంది, అంగన్వాడి కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

మంగళవారం 24 సెప్టెంబర్ 2024

24 TUESDAY SEPTEMBER 2024

రాయల్ జర్నలిజం దినపత్రిక ROYAL JOURNALISM

# మంచిని ప్రోత్సహిద్దాం.. బాధ్యతాయుతంగా జీవిద్దాం

రాయల్ జర్నలిజం ( కర్లపాలెం ) సెప్టెంబర్ 23 : మండలంలోని కొత్త నందాయ పాలెం గ్రామ పంచాయతీ ఆవరణలో జరిగిన గ్రామ సభలో పాల్గొని గ్రామ అభివృద్ధి గురించి మరియు గ్రామంలో నెలకొన్న సమస్యల గురించి చర్చించి ప్రస్తుత ప్రభుత్వం వచ్చిన తరువాత వంద రోజులలో జరిగిన కార్యక్రమాల గురించి ఎంపీటీసీ సభ్యులు మరియు బాపట్ల జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు గ్రామ ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ తాండ్ర మాట్లాడుతూ, రాజకీయాలు కేవలం ఎన్నికల సమయం వరకే చేసుకోవాలని, గ్రామ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ రాజకీయాలకు అతీతంగా కలిసి రావాలి అని పిలుపునిచ్చారు. మంచి చేసే వ్యక్తులను అయినా ప్రభుత్వాలను అయినా ప్రోత్సహించినప్పుడే మరిన్ని ప్రజారంజకమైన మంచి కార్యక్రమాలు చేస్తారు అని తెలియజేశారు. ఎవరు ఒప్పుకున్నా ఒప్పుకోకపోయినా ఈ రాష్ట్రంలోని అన్ని పార్టీల వారికి అదేవిధంగా ప్రతి పౌరునికి ముఖ్యమంత్రి చంద్ర బాబు అని స్పష్టం చేశారు. చంద్ర బాబు ప్రభుత్వం ఏర్పడిన తరువాత తన సెగ్మెంట్ లోని పెన్షన్ దారులకు వెయ్యి రూపాయలు పెంచిన సందర్భంగా ముఖ్యమంత్రి కి, అదేవిధంగా కొత్త నందా య పాలెం గ్రామానికి పది లక్షల రూపాయలు ఎన్ ఆర్ జీ ఎస్ నిధులు కేటాయించిన బాపట్ల ఎంఎల్ఏ వేగేశన నరేంద్ర వర్మకి ఎంపీటీసీ తాండ్ర ధన్యవాదాలు తెలిపారు. అనంతరం నూతన ఎంపిడిఓ అద్దూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్ళాలి అని సచివాలయం సిబ్బంది కి



ఆదేశాలిచ్చారు. అనంతరం కర్లపాలెం ఎంపిడిఓ గా నూతనంగా బాధ్యతలు చేపట్టి మొదటిసారి తమ గ్రామానికి వచ్చిన సందర్భంగా ఎంపిడిఓ శ్రీనివాసరావు ని ఎంపీటీసీ తాండ్ర సాంబశివరావు, పంచాయతీ సెక్రటరీ లక్ష్మి, ఉపసర్పంచ్ వెంకట రెడ్డి మరియు మాజీ సర్పంచ్ రాంబాబు రెడ్డి లు దుశ్శాలువా కప్పి పూల మాలలు మరియు పుష్ప గుచ్ఛంతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఈఓపిఆర్డి ఎలిషా బాబు, ఏ పి ఎం శ్రీనివాస రెడ్డి, ఉపసర్పంచ్ వెంకట రెడ్డి, మాజీ సర్పంచ్ రాంబాబు రెడ్డి, ఐ సి డి ఎస్(అంగన్వాడీ) సూపర్ వైజర్ సౌజన్య, సెక్రటరీ లక్ష్మి సచివాలయం సిబ్బంది, డ్వాక్రా సంఘాల మహిళలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది

రాయల్ జర్నలిజం ( బాపట్ల ) సెప్టెంబర్ 23 : పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని శానిటేషన్ సూపర్వైజర్ వెంకట్ తెలిపారు. పట్టణం లోని సరస్వతీ మెమోరియల్ గవర్నమెంట్ గర్ల్స్ హై స్కూల్ మరియు రాజీవ్ గాంధీ కాలనీ 3 వార్డులలో డి.బి.ఆర్.సి సిటీ కోఆర్డినేటర్ ఎన్ శ్రీలత ఆధ్వర్యంలో స్వచ్ఛత హి సేవ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో వెంకట్ మాట్లాడుతూ నరేంద్ర మోడీ 2014 అక్టోబర్ 2 గాంధీ జయంతి సందర్భంగా న్యూఢిల్లీలో రాజ్ ఘాట్ వద్ద ప్రారంభించారన్నారు. స్వచ్ఛ గ్రామాల లక్ష్యంగా స్వచ్ఛ సేవ 2024 సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ రెండో తేదీ వరకు స్వచ్ఛత సేవా కార్యక్రమానికి పి యం నరేంద్ర మోడీ పిలుపునిచ్చారని తెలిపారు. పారిశుధ్య నిర్వహణతోనే పచ్చ గ్రామాలుగా రూపు దిద్దుకుంటాయన్న గాంధీ నినాదంతో దీన్ని చేపడుతున్నారు దీన్ని చేపడుతున్నారని, తెలుగు రాష్ట్రాల్లోని ప్రతి పల్లెల్లో ఈ కార్యక్రమాన్ని 15 రోజులు నిర్వహిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో తడి చెత్త పొడి చెత్తను వేరు చేయడం, ప్లాస్టిక్ నిరోధించడం కాటన్ బైక్స్ వాడటం మొక్కలను నాటడం, పరిసరాల పరిశుభ్రత కాపాడుకోవడం గురించి ప్రతి ఒక్కరికి తెలియపరచడం జరిగిందన్నారు. గాంధీ వారసత్వాన్ని గౌరవించడం స్వచ్ఛతను జీవన విధానం మార్చుకోవడమే ప్రతిజ్ఞ







చేయాలని ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. ఈ స్వచ్ఛభారత్ లో భాగంగా రాజీవ్ గాంధీ కాలనీలో కాలువల కూడికలు తీయించడం జరిగిందని వివరించారు. కార్యక్రమంలో హెచ్ఎం రమాదేవి, కవిత,లక్ష్మీ,సముద్రాలు, జ్ఞానేశ్వరి శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీని కాదని జనసేనలోకి ఎందుకెళ్తున్నారు?



అమరావతి :జనసేన పార్టీలో చేరేందుకు వైఎస్ఆర్సీపీకి చెందిన నేతలు ఎక్కువ మంది ఆసక్తి చూపిస్తున్నారు. ఎందుకు ఇలా జరుగుతోంది? దీని వెనుక ఏముంది? పదేళ్ల క్రితం జనసేన ఆవిర్భవించినప్పుడు వైఎస్ఆర్సీపీ, టీడీపీలు జనసేన పార్టీని పెద్దగా పరిణగలోకి తీసుకోలేదు.జనసేన అధ్యక్షుడైన పవన్ కళ్యాణ్ కూడా రాష్ట్రంలోని అన్ని సీట్లలో పోటీ చేసే బలం తమకు లేదని నాడు చెప్పారు. అయితే 2019లో కమ్యూనిస్టులతో పొత్తు పెట్టుకున్న పవనల్ కళ్యాణ్ 137 స్థానాల్లో పోటీ చేసి ఒక్క స్థానంలో మాత్రమే గెలిచారు. ఆ ఒక్క స్థానం తూర్పు గోదావరి జిల్లా రాజోల్. ఎమ్మెల్యేగా గెలిచిన వ్యక్తి రాపాక వరప్రసాద్. చివరకు ఆయన కూడా మిగల్లేదు. వైఎస్ఆర్సీపీ పంచన చేరారు.పార్టీ అధ్యక్షుడైన పవన్ కళ్యాణ్ రెండు చోట్ల పోటీ చేసి ఓడి పోవడంతో ఆయనను పట్టించుకునే వారు లేకుండా పోయారు. చాలా చోట్ల జరిగిన సమావేశాల్లో తనను గెలిపించ లేదనే ఆవేదనను కూడా వ్యక్తం చేశారు. అలాంటిప్పుడు ఒంటరిగా జనసేన ఎన్నికల్లో పోటీ చేస్తే గెలిచే అవకాశాలు లేవనే నిర్ణయానికి కూడా వచ్చారు. ఈ విషయాన్ని పార్టీ ముఖ్యులందరికీ చెప్పి టీడీపీతో జనసేన జట్టు కట్టాల్సిందేనని పార్టీ ముఖ్యులను కార్యోన్ముఖులను చేయడంలో పవన్ కళ్యాణ్ సక్సెస్ అయ్యారు. ఎన్డీఏ కూటమిలో భాగస్వామిగా పవన్ కళ్యాణ్ ఉండటంతో టీడీపీతో పవన్ కళ్యాణ్ కలిసే అవకాశాలు తక్కువుగానే ఉంటాయని, బీజేపీతో ఉండటం వల్ల మనం ఆయన వైపు మొగ్గు చూపడం వేస్టని ఎన్నికల ముందు జనసేనలోకి చేరాలనుకునే వారు వెనక్కి తగ్గారు. తర్వాత పొత్తులు ఖారారు కావడంతో జనసేనలో కూడా సీట్ల కోసం పోటీ పడ్డారు. పోటీ చేసిన అన్ని సీట్లల్లోను టీడీపీ, బీజేపీ మద్దతుతో జనసేన 100 శాతం విజయం సాధించింది. కాపు పార్టీగా పేరు పడ్డ జనసేన గత ఎన్నికల్లో ఎక్కువ మంది కాపులకే ఎమ్మెల్యే సీట్లను కేటాయించింది. రిజర్వేషన్ సీట్లు ఎలాగూ ఆ వర్గాలకు ఇవ్వక తప్పలేదు. కోస్తా, ఉత్తరాంధ్రలో ఎక్కువ సీట్లు పొత్తులో జనసేన దక్కించుకుంది. ఇక్కడ రాజకీయాల్లో ఎక్కువ మంది కాపులు ఉన్నందున వారికి ప్రయారిటీ ఇవ్వక తప్పలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలో ఉండటంతో వైఎస్ఆర్సీపీ నుంచి వచ్చే వారిని నేరుగా టీడీపీలోనే చేర్చుకుంటే పవన్ కళ్యాణ్కు ప్రాధాన్యత లేకుండా చంద్రబాబు చేస్తున్నారనే చర్చ జరిగే అవకాశం ఉందని, జనసేన టీడీపీ వ్యూహంలోనే భాగంగానే వైఎస్ఆర్సీపీ నుంచి వచ్చే వారిని జనసేనలో చేర్చుకుంటున్నారనే చర్చ తెరపైకి వచ్చింది. అంతర్గతంగా ఒప్పందంలో భాగంగానే జరిగిందా? లేదా? అనేది రెండు పార్టీల్లో ఏ వర్గం నుంచి కూడా బయటకు పొక్కలేదు. వైఎస్ఆర్సీపీ నుంచి టీడీపీలో చేరేందుకు ఏ నియోజక వర్గం వారు ముందుకొచ్చినా, ఆ నియోజకవర్గంలోని స్థానిక టీడీపీ నాయకులు పూర్తి స్థాయిలో వ్యతిరేకిస్తున్నారు. ఎక్కువ మంది కమ్మ సామాజిక వర్గానికి చెందిన వారు టీడీపీలో ఉన్నారు. వైఎస్ఆర్సీపీ నుంచి టీడీపీలో చేరాలనుకునే వారు రెడ్డి లేదా ఎస్సీ, ఎస్టీలకు చెందిన వారు ఎక్కువుగా ఉన్నారు. అందువల్ల పార్టీ చేరికల విషయంలో ఎక్కువ పొరపుచ్చాలు వస్తున్నాయని భావించిన చంద్రబాబు పార్టీలో చేరాలనుకునే వారికి షరతులు విధించారు. తమ పదవులకు రాజీనామాలు చేసి పార్టీలో చేరాలని ప్రకటించారు. కొంత మందికి ఇది కూడా ఇబ్బందిగా మారింది. అందువల్ల టీడీపీ వైపు మొగ్గు చూపకుండా వెనకడుగు వేస్తున్నారని రాజకీయ పరిశీలకు భావిస్తున్నారు. 2014లో టీడీపీ గెలిచినప్పుడు తగిన మెజారిటీ ఉన్నా చంద్రబాబు వైఎస్ఆర్సీపీ నుంచి 23 మంది ఎమ్మెల్యేలను టీడీపీలో చేర్చుకుని ఇద్దరికి మంత్రి పదవులు కూడా ఇచ్చారు. ఆ ప్రభావం వల్లే 2019 ఎన్నికల్లో ఓడిపోయామని, ఇప్పుడు పార్టీలోకి వచ్చే వారిని ఆలోచించకుండా తీసుకుంటే అనర్థాలకు దారి తీసే అవకాశం ఉందని, చంద్రబాబు కొత్తగా చేరే వారికి అవకాశం పెద్దగా ఇవ్వనందున జనసేన వైపు చూస్తున్నట్లు చర్చ సాగుతోంది. రానున్న రోజుల్లో వైఎస్ఆర్సీపీ కంటే జనసేన పార్టీకే భవిష్యత్ ఉంటుందనే ఆలోచనల్లో కూడా కొంత మంది వైఎస్ఆర్సీపీ నేతలు జనసేనలో చేరేందుకు నిర్ణయిం చుకున్నట్లు సమాచారం. జనసేన అధ్యక్షుడు పరిపాలన అనుభవం లేక పోయినా చంద్రబాబు చొరవతో మంచి పాలనా దక్షత వైపు అడుగులు వేస్తున్నారని, పార్టీలోని నాయకులను, కార్యకర్తలను తక్కువ చేయకుండా తగిన గుర్తింపు ఇస్తున్నారనే ఆలోచనలతో కూడా కొందరు జనసేన వైపు మొగ్గు చూపుతున్నట్లు సమాచారం.

# బాలినేని పరిస్థితి ఏంటీ ఇలా అయ్యింది.. ఆయన్ను మళ్లీ తీసుకోవద్దనే డిమాండ్ ఎందుకొస్తుంది?



అమరావతి : కారణాలు ఏమైనా.. ఇన్నాళ్లు ప్రకాశం జిల్లా రాజకీయాల్లో చక్రం తిప్పిన బాలినేని శ్రీనివాస్ రెడ్డి.. వైసీపీని వీడి జనసేన తలుపు తట్టారు. పవన్ డోర్ ఓపెన్ చేయడంతో.హమ్మయ్య ఇక అంతా ఓకే అనుకున్నారు. కానీ.. ఒంగోలు రాజకీయం అంత ఈజీగా లేదు. బాలినేని రాకకు జనసేన వెల్కమ్ చెప్పినా.. టీడీపీ మాత్రం నో ఎంట్రీ అంటోంది. అందుకు ఉదాహరణే ఒంగోలు టీడీపీ ఎమ్మెల్యే తాజా వ్యాఖ్యలు.బాలినేని శ్రీనివాస్ రెడ్డి జనసేనలో చేరడం ఖరరాయ్యాక.. ఒంగోలులో భారీగా ఫ్లెక్సీలు వెలిశాయి. వాటిల్లో పవన్, చంద్రబాబు, మోదీతో సహా.. ఒంగోలు టీడీపీ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ ఫొటోలు కూడా ఉన్నాయి. ఇక్కడే రచ్చ స్టార్ట్ అయ్యింది. తాను ఇన్ని రోజులు పోరాడిన బాలినేని ఫ్లెక్సీల్లో.. తన ఫొటో వేయడం ఏంటని దామచర్ల ఫైర్ అయ్యారు.

ఫ్లెక్సీల ఏర్పాటు నేపథ్యంలో.. కీలక వ్యాఖ్యలు చేశారు.'వైసీపీ ప్రభుత్వంలో ఐదు సంవత్సరాలు పోరాటం చేశాం. ఒంగోలులో టీడీపీ శ్రేణులపై బాలినేని అక్రమ కేసులు పెట్టించారు. నాపై 32 కేసులు పెట్టారు. మా నాయకుడు చంద్రబాబుని దూషించారు. అధికారం పోయి 100 రోజులు గడవకముందే బాలినేని పార్టీ మారుతున్నారు. ప్రకాశం జిల్లాలో వైసీపీని బాలినేని సర్వనాశనం చేశారు. జనసేనలో చేరకముందే బెదిరింపులకు పాల్పడుతున్నారు. ఏ పార్టీలో కి వెళ్లినా కేసుల్లో నుండి బాలినేని శ్రీనివాస రెడ్డి, ఆయన కొడుకు తప్పించుకో లేరు' అని దామచర్ల హాట్ హాట్ కామెంట్స్ చేశారు. అక్కడితో ఆగలేదు..'గత ఐదేళ్లలో బాలినేని చేసిన అక్రమాలను బయటకు తీస్తాం. బాలినేని చేసిన అక్రమాల నుండి పవన్ కళ్యాణ్ కూడా కాపాడలేరు. ఎన్నికల్లో కష్టపడి పని చేసిన టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణులకి అండగా ఉంటాం. పార్టీలు మారే పరిస్థితి వస్తే మేము రాజకీయాలు కూడా మానుకుంటాం' అని దామచర్ల జనార్ధన్ స్పష్టం చేశారు. ఆయన చేసిన ఈ వ్యాఖ్యలు ఇప్పుడు ఏపీ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారాయి.టీడీపీ, జనసేన ప్రస్తుతం కూటమిలో భాగస్వాములుగా ఉన్నాయి. ఈ నేపథ్యంలో.. టీడీపీ ఎమ్మెల్యే ఇలాంటి వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. అయితే.. కూడమి గొడవ ఎలా ఉ న్నా.. వైసీపీ క్యాడర్ మాత్రం సంతోషం వ్యక్తం చేస్తోంది. బాలినేని కారణంగా ప్రకాశం జిల్లాలో పార్టీకి నష్టం జరిగిందని వైసీపీ కార్యకర్తలు, ద్వితీయ శ్రేణి నాయకులు చెబుతున్నారు. ఆయన్ను మాత్రం మళ్లీ పార్టీలోకి అస్సలు తీసుకోవద్దని జగన్ను కోరుతున్నారు. మళ్లీ వచ్చినా ఆయన వల్ల పార్టీకి నష్టమే అనే అభిప్రాయాలను వైసీపీ క్యాడర్ వ్యక్తం చేస్తోంది.

**కేసులకు భయపడ్డారా..:** బాలినేని అధికారంలో ఉన్నప్పుడు రాజకీయ ప్రత్యర్థులను వేధించారనే ఆరోపణలు ఉన్నాయి. దీంతో ఆయనపై ప్రతీకారం తీర్చుకోవాలని చాలామంది నేతలు చూస్తున్నట్టు పొలిటికల్ సర్కిల్లో టాక్ నడుస్తోంది. అటు ఆయన కుమారుడిపైనా ఆరోపణలు ఉన్నాయి. ముఖ్యంగా పేద వర్గాల దుకాణాలు కూలగొట్టించారనే.. కావాలనే ఆ పని చేశారనే విమర్శలున్నాయి. ఆ ఎఫెక్ట్ ఎన్నికలపైనా పడింది. దీంతో ఇప్పుడున్న ప్రభుత్వం కేసులు పెడుతుందని భయపడే బాలినేని పార్టీ మారారని ఒంగోలులో చర్చ జరుగుతోంది.

**ఇప్పుడే ఇలా ఉంటే.. తర్వాత ఎలా..**

బాలినేని రాకను జనసేన స్వాగతించినా.. టీడీపీ మాత్రం జీర్ణించుకోలేక పోతోంది. ఏకంగా ఎమ్మెల్యేనే ఘాటు వ్యాఖ్యలు చేయడంతో.. బాలినేని భవిష్యత్తు ఏంటనే చర్చ నడుస్తోంది. ఇప్పుడే బాలినేనికి చెక్ పెట్టాలని.. లేకపోతే భవిష్యత్తులో తమకు ఇబ్బంది అవుతుందని టీడీపీ నేతలు ఆలోచిస్తున్నట్టు సమాచారం. ఆయన ఏ పార్టీలో ఉన్నా.. వదిలేది లేదని టీడీపీ నాయకులు అంతర్గత చర్చల్లో మాట్లాడుకున్నట్టు తెలిసింది. దీంతో వైసీపీలో కీలక నేతగా ఉన్న బాలినేని పరిస్థితి ఏంటి ఇలా అయ్యిందనే కామెంట్స్ వినిపిస్తున్నాయి.

# జగన్ గట్స్ చూశారా?.. చంద్రబాబు సంచలన వ్యాఖ్యలు

అమరావతి : ఆంధ్రప్రదేశ్ రాజకీయాలను తిరుపతి లడ్డూ ప్రసాదం వ్యవహారం కుదిపేస్తున్నది. గత ప్రభుత్వం తీరని అపచారం చేసిందని, శ్రీవారి ప్రసాదంలో జంతువుల కొవ్వు ఉపయోగించారని సీఎం చంద్రబాబు నాయుడు వెల్లడించారు.ఆ తర్వాత బయటపెట్టిన నివేదికలో ఈ వివరాలను స్పష్టంగా పేర్కొన్నారు. ఇది దేశవ్యాప్తంగా, ప్రపంచవ్యాప్తంగా ఉన్న హిందువుల మనోభావాలను దెబ్బతీసిందన్నారు. ఇదిలా ఉంటే వైఎస్ జగన్ ఏం చేశారో తెలుసా అని అడిగారు.అసలు జగన్ గట్స్ ఏమిటో అర్థం కావట్లేదు? ఆయనకు ఇంత ధైర్యం ఎక్కడి నుంచి వస్తున్నదో? ఎవరిని చూసుకుని వస్తున్నదో తెలియట్లేదని చంద్రబాబు నాయుడు తెలిపారు. ఒక వైపు ప్రపంచవ్యాప్తంగా ఉన్న హిందువుల మనోభావాలు లడ్డూలో జంతువుల కొవ్వు ఉన్నదని బాధపడుతుంటే.. ఈయన ఏకంగా ప్రధాని నరేంద్ర మోదీకి లేఖ రాశారని వివరించారు. కేంద్రమంత్రులు, పక్క రాష్ట్రాల ముఖ్యమంత్రులతో విచారణ చేయాలని రాశారని తెలిపారు.గత ఐదేళ్ల వైసీపీ పాలన కాలంలో తిరుమలను వారు ఒక రాజకీయ పునరావాస కేంద్రంగా మార్చుకున్నారని, జగన్ తనవారిని, అన్యమతస్తులను టీటీడీలో నియామకం చేసుకున్నారని చంద్రబాబు నాయుడు ఆరోపించారు. టీటీడీ చైర్మన్గా గతంలో పని చేసిన వ్యక్తి భార్య చేతిలో బైబిల్ పట్టుకుని తిరుగుతుందని పేర్కొన్నారు. అంతకుముందు చైర్మన్గా చేసిన భూమన.. తన కూతురుకు క్రైస్తవ ఆచారంలో పెళ్లి చేశారని గుర్తు చేశారు. అంటే.. అన్యమతస్తులను,



దేవుడిపై విశ్వాసం లేని వారిని, తన వాళ్లను జగన్ నియమించు కున్నారని పేర్కొన్నారు.టీటీడీతో బిజినెస్ కూడా చేశారని చంద్రబాబు ఆరోపించారు. రివర్స్ టెండరింగ్ అని చెప్పి గతంలో ఉన్న కఠిన నిబంధనలు ఎత్తేశారన్నారు. సులువైన నిబంధనలు పెట్టి ఏ నిబంధనలూ పాటించని, అనుభవం లేని వారికి కాంట్రాక్టులు ఇచ్చాడని, తన వాళ్లు డెయిరీ పెట్టిన ఏడాది కూడా గడవకముందే కాంట్రాక్ట్ ఇచ్చారని ఆరోపించారు. తద్వార నాసిరకం సప్లయర్లకు అవకాశం ఇచ్చారన్నారు. కనీసం డెయిరీ లేనిరవాకి కూడా సప్లై చేసే అవకాశం కల్పించారని మండిపడ్డారు.ఇంట్లో ఎవరైనా చనిపోతే ఏడాది పాటు ఎవరూ వెంకటేశ్వరస్వామి దేవస్థానానికి వెళ్లమని, అది మన ఆచారమని చంద్రబాబు తెలిపారు. తాను కూడా తన తండ్రి చనిపోయినప్పుడు తిరుమలకు వెళ్లలేదని గుర్తు చేశారు. బహుశా అప్పుడు బ్రహ్మోత్సవం కూడా జరిగిందని పేర్కొన్నారు. కానీ, కొడుకు చనిపోయిన 12 రోజులకే తిరుపతికి వస్తారా? అని ఫైర్ అయ్యారు.సోనియా గాంధీ తిరుపతికి వచ్చినప్పుడు తనకు దేవుడిపై విశ్వాసం ఉన్నదని, అందుకే దర్శనం చేసుకుంటానని అఫిడవిట్ ఇచ్చి దర్శనం చేసుకునేవారని చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం కూడా ఇలాగే అఫిడవిట్ ఇచ్చి దర్శనం చేసుకున్నారని గుర్తు చేశారు. మరి మాజీ సీఎం జగన్ ఎందుకు అఫిడవిట్ ఇవ్వలేదని ప్రశ్నించారు. వారి కంటే ఈయన గొప్పోడా? అని మండిపడ్డారు.'నేను సీఎం కాకముందు తిరుమలకు వెళ్లినప్పుడు ఆ లడ్డూ చూసినప్పుడు చాలా బాధేసేది. గతంలో లడ్డూ కొన్ని రోజులపాటు తాజాగా ఉండేది. గత ఐదేళ్లలో ఈ లడ్డూ గంటల వ్యవధిలోనే పాచివాసన వచ్చేది. పేలవంగా ఉ ండేది' అని చంద్రబాబు నాయుడు అన్నారు. 'అందుకే తాను సీఎంగా బాధ్యతలు తీసుకున్న తర్వాత టీటీడీని ప్రక్షాళన చేయాలని డిసైడ్ అయ్యాను. అందుకు సరైన వ్యక్తి ఎవరా? అని ఆరా తీశాను. శ్యామలరావును రప్పించుకుని ఆయనకే టీటీడీ ఈవో బాధ్యతలు అప్పగించాను. మనం టీటీడీని ప్రక్షాళన చేయాలని చెప్పాను' అని వివరించారు. చెప్పినట్టుగానే శ్యామలరావు అక్కడ యాక్షన్ మొదలుపెట్టాడని తెలిపారు. నాసిరకం సప్లై చేస్తున్నవారిని హెచ్చరించారు. మెమోలు జారీ చేశారు. వివరణ ఇవ్వాలని ఆదేశించారు. ఇన్ని చర్యలు తీసుకున్నాక కూడా నాణ్యత కోసం పరీక్ష చేయగా.. ఈ దారుణం వెలుగులోకి వచ్చిందని తెలిపారు.

# స్వర్గానికి కొంచెమే తక్కువ... ఎలా చేరుకోవాలో తెలుసా?

కాంచన్జంగ... మనదేశంలో ఎత్తైన శిఖరం. ప్రపంచ శిఖరాల జాబితాలో మూడవస్థానం. తొలిస్థానంలో ఎవరెస్టు ఉంటే రెండో స్థానంలో కేటూ ఉంది. కేటూ శిఖరం పాక్ ఆక్యుపైడ్ కశ్మీర్ పరిధిలో ఉండడంతో మనదేశంలో తొలి ఎత్తైన శిఖరం రికార్డు కాంచన్జంగకు వచ్చింది.ప్రపంచంలో అద్భుతంగా విస్తరించిన అరుదైన నేషనల్ పార్కుల్లో కూడా కాంచన్జంగ నేషనల్ పార్కుది ప్రత్యేకమైన స్థానం. ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొంది విదేశీ ట్రెకర్లను ఆకర్షిస్తున్న కాంచన్జంగ నేషనల్పార్కు, పర్వత శిఖరాలను వరల్డ్ టూరిజమ్ డే (27, సెప్టెంబర్) సందర్భంగా మనమూ చుట్టి వద్దాం...

**స్వర్గానికి కొంచెమే తక్కువ**

పక్షులు, జంతువులు, పర్వతసానువులు, మంచు శిఖరాలను సంతృప్తిగా వీక్షించాలంటే ట్రెకింగ్ను మించినది లేదు. కంచన్జంగ నేషనల్ పార్కు, పర్వత శిఖరాలకు ట్రెకింగ్ చేయాలనుకునేవాళ్లకు దారులు పెంచింది సిక్కిం రాష్ట్రం.ట్రెకింగ్లో త్వరగా గమ్యాన్ని చేరాలని హడావుడిగా నడిచే వాళ్లు తమ చుట్టూ ఉన్న సౌందర్యాన్ని ఆస్వాదించలేరు. ప్రశాంతంగా అడుగులు వేస్తూ సరస్సులు, హిమనీ నదాలు, రోడోడెండ్రాన్ పూల చెట్లు, ఓక్ చెట్లు, ఔషధవృక్షాలను మెదడులో ముద్రించుకోవాలి. ఎప్పుడు కంటికి కనిపిస్తాయో తెలియని కస్తూరి జింక, మేక జాతికి చెందిన హిమాలయ తార్, అడవి కుక్కలు, హిమాలయాల్లో మాత్రమే కనిపించే నీలం గొర్రెలు, మంచు చిరుత, ఎర్రటిపాండా, నల్ల ఎలుగుబంటి, టిబెట్ గాడిదల కోసం కళ్లను విప్పార్చి శోధించాలి. కాంచన్జంగ నేషనల్పార్క్ ట్రెకింగ్లో కాళ్ల కింద నేలను చూసుకోవడంతోపాటు అప్పుడప్పుడూ తలపైకెత్తి కూడా చూస్తుండాలి. తలదించుకుని ముందుకు?తే పక్షులను మిస్సవుతాం. పక్షిజాతులు 500కు పైగా ఉంటాయి. వాటిని గుర్తించడం కూడా కష్టమే. ఆకుపచ్చరంగులో మెరిసే రెక్కలతో ఏషియన్ ఎమరాల్డ్కూ వంటి అరుదైన పక్షులు కనువిందు చేస్తాయి. కాంచన్జంగ పర్వత శిఖరాన్ని చేరడానికి మౌంటనియరింగ్లో శిక్షణ ఉండాలి. ట్రెకింగ్ చేయడానికి సాధారణం కంటే ఒక మోస్తరు ఎక్కువ ఫిట్నెస్ ఉంటే చాలు.

**నదం నదవుతుంది!**

కశ్మీర్లో చలికి గడ్డకట్టిన దాల్ లేక్ను చూస్తాం. కంచన్జంగ టూర్లో జెమూ గ్లేసియర్ను తప్పకుండా చూడాలి. ఈ హిమానీనదం దాదాపుపాతిక కిలోమీటర్లకు పైగా ఉంటుంది. మంచులా బిగుసుకుపోయిన నీరు రాతికంటే గట్టిగా తగులుతుంది. ఎండాకాలంలో కరిగి నీరయి ప్రవహిస్తూ అనేక ఇతర నదులకు చేరుతుంది. తీస్తా నదికి కూడా ఈ గ్లేసియరే ఆధారం.

**శిఖరాలను చూడవచ్చు!**

హిమాలయాలను ఏరియల్ వ్యూలో చూడడానికి విమాన ప్రయాణంలోనే సాధ్యం. కంచన్ జంగ నేషనల్ పార్కుకు చేరాలంటే సిలిగురి, బాగ్డోగ్రా ఎయిర్?ోర్టు నుంచి 220కిమీల దూరం



ప్రయాణించాలి. ఈ దూరం రోడ్డు మార్గాన వెళ్ల వచ్చు లేదా హెలికాప్టర్లో 20 నిమిషాల ప్రయాణం. రైలు ప్రయాణాన్ని ఇష్టపడే వాళ్లు జల్పాయ్గురిలో దిగాలి. అక్కడి నుంచి రోడ్డు మార్గంలో వెళ్లాలి. పరిసరాలను, ప్రకృతి సౌందర్యాన్ని ఆస్వాదించడానికి రైలు, రోడ్డు ప్రయాణాలు బెస్ట్.ఒకవైపు ఫ్లయిట్ జర్నీ, మరో వైపు ట్రైన్ జర్నీప్లాన్ చేసుకుంటే టూర్ పరిపూర్ణమవుతుంది. ఇక్కడ పర్యటించడానికి ఏప్రిల్ నుంచి అక్టోబర్ వరకు అనుకూలం. మనదేశంలో సింగిల్ యూజ్ ప్లాలాస్టిక్ని నిషేధించిన తొలి రాష్ట్రం సిక్కిం. పర్యాటకులు ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకోవాలి. మనుషులను, లగేజ్ని సోదా చేసి ప్లాస్టిక్ వస్తువులను బయటవేస్తారు.

# Nirmala Sitharaman on EY employee death, Congress reacts

Union Finance Minister Nirmala Sitharaman on Sunday called on colleges and universities to impart stress management lessons to students.Her rationale was that this will help in increasing the students' inner strengths.Sitharaman's comment came in the wake of death of a 26-year-old CA professional employed with Ernst & Young (EY), a Big 4 accounting firm. Anna Sebastian Perayil, the 26-year-old CA, passed her Chartered Accountancy exams in 2023 and worked at the EY Pune office for four months died in July.In a letter to EY India chairman Rajiv Memani, Perayil's mother attributed her daughter's death to excessive workload, which drained her "physically, emotionally and mentally." While addressing an event at a private medical college, she alluded to the death of the young CA, without naming the victim or the company.Was discussing about an issue that is on newspapers for the past two days. Our children go to colleges and universities for education and come out in flying colours. A company, without mentioning its name, its a partnership. There, a woman who had studied CA well, unable to cope with the work pressure, 2-3 days ago, we received a news -- she died unable to cope with the pressure," Sitharaman said.She added that even if educational institutions impart good education and ensure jobs to students via campus recruitments, they should teach certain things, along with that, which are taught in the family."What should families teach -- whatever you study and the job you do, you should have the inner strength to handle that pressure and this can be achieved through divinity only," she said."Believe in God, we need to have God's grace.



Seek God, learn good discipline. Your Atma shakthi will grow only from this. The inner strength will come only with growing Atma shakti," the Finance Minister said.FM Sitharaman added that educational institutions should bring in divinity and spirituality, then only will children get the inner strength. The central government stepped into the matter and said that it will investigate the work environment at the Big 4 accounting firm.Senior Congress leader KC Venugopal attacked Sitharaman, describing her remarks as "outright cruel" and accused the Union Minister of blaming the victim. Venugopal said in a post on X that the ruling regime and Sitharaman can only see the pain of corporate giants like Adani and Ambani.He also said that the current government is unable to see the pain of hardworking and toiling young generation where freshers like Anna are exploited by the greedy corporate system, if they even succeed in getting a job in this era of historic joblessness."It is downright cruel on part of the finance minister to blame Anna and her family for suggesting that she should have learnt stress management at home. This kind of victim blaming is despicable and no words can convey the anger and disgust one feels because of such statements," he said in a post on 'X.'He also questioned how the government could be so 'heartless' and whether they have lost all sense of compassion.

## 100 days of welfare in crisis: MLA M S RAJU ,MP BK





AMARAPURAM Royal Journalism September 23: Madakasira MLA MM Raju and Hindupuram Member of Parliament BK Parthasarathy were present as chief guests at this Good Government program under the leadership of Nandu Sarpanch Radhamma Lokesh of Nidra Gatta village under Mandal.Nidra Gatta Sarpanch Radhamma Lokesh brought to the attention of the MLA MP about the problem of link road from Nidra Gatta under Gram Panchayat to kenkera to Amarapuram mandal center and road repair problems from Nidra Gatta Bus Stand to Border Patrol Station.Later, the MLA took the attention of the problem of drinking water in the villages and how to use the funds of the Gram Panchayat for sanitation.Later, the MLA said that he will show a solution to the problems presented by your Gram Panchayat as soon as possible.He said that Gram Panchayat funds of six lakh and sixty thousand rupees are already in the account and those funds can be used for many problems.The headline published in the Sakshi magazine called Rajugari Jami Galiki was furious. He made harsh comments that it would be possible to complete the government within 100 days of the formation of the things promised before the 2024 general elections.He said that only CM Nara Chandrababu Naidu has the honor of giving pension beneficiaries from 7000 to 15000 including 4000 including 4000 of the pension amount which was increased at the rate of 1000 rupees for three months before the election.He reminded that it was Nara Chandrababu Naidu who supported the state of Andhra Pradesh in difficult times when the former Chief Minister Jaganmohan Reddy ran into a debt of 14 lakh crores when the coalition government was formed.MP BK Parthasarathy and MLA MMS Raju suggested that people should be happy that 34 lakh rupees have been allocated to the entire Gram Panchayat.The leaders claimed that there is no message in it that new pensions for the homeless poor will be replaced by war on the water issue.TDP State Secretary Srinivas Murthy, Mandal Convenor Ganesh, Ex-ZPTC K Narasimhamurthy, Ex-MPP Krishnamurthy, Ex-Mandal Convenor Siva Rudrappa, Okliga Sadhikara Samiti Convenor Pandurangappa, Prasad, Jaya Kumar, MPDO Bhaskar, Velugu AC Nagaraju and others participated in this event.

## "No Guarantee For Our 4th Term, But...": Nitin Gadkari Jokes In Nagpur

Union Minister Nitin Gadkari on Sunday teased his cabinet colleague Ramdas Athawale over his ability to hold onto his cabinet spot across multiple governments."It may not be guaranteed that our government will return for a fourth term, but what is definitely guaranteed is that Ramdas Athawale will become a minister," he remarked at an event in Maharashtra's Nagpur.The playful jibe, with Mr Athawale present on stage, was followed by Mr Gadkari clarifying that he was "just joking."Mr Athawale, leader of the Republican Party of India (RPI), has served as a minister three times and expressed confidence in continuing his streak if the BJP returns to power.Mr Athawale on Sunday said his party RPI (A), an ally in the ruling Mahayuti government in Maharashtra, should get to contest on at least 10 to 12 seats in the upcoming assembly elections. Addressing a press conference in Nagpur, Mr Athawale said the RPI-A will contest the election on its party symbol and ask for three to four seats in Vidarbha, including north Nagpur, Umred (Nagpur), Umarkhed in Yavatmal and Washim.Mr Athawal e's party is part of the Mahayuti alliance, comprising the BJP, Shiv Sena led by Chief Minister Eknath Shinde and Ajit Pawar's NCP.The Union minister said, "The RPI-A has made a list of 18 probable seats, which it will be sharing with the Mahayuti partners in a few days and expects to get at least 10 to 12 seats in the seat-sharing pact." He said the BJP, Shiv Sena and NCP should give four seats each from their quota for his party.In Palghar earlier this week, Mr Athawale claimed that due to the inclusion of the Ajit Pawar-led NCP in the Mahayuti government, the RPI (A) did not get any ministerial berth in the state despite a promise.He claimed that the party was promised



cabinet positions, chairmanship of two corporations, and roles in district-level committees, but all this could not happen because of Pawar's inclusion.The elections to 288 assembly seats in Maharashtra are likely to be held in November.In the current assembly, the BJP is the single largest party with 103 MLAs, followed by Shiv Sena 40, NCP 41, Congress 40, Shiv Sena (UBT) 15, NCP (SP) 13 and others 29. Some seats are vacant.

## Was Mahalakshmi's Erratic Behavior Led To Her Tragic End?

In Bengaluru, a shocking case has emerged involving the murder of 29-year-old Mahalakshmi, whose dismembered body was discovered inside a refrigerator in her Vyalikaval residence.The police have ruled out her husband's involvement and identified a suspect, a man from an eastern state who was among Mahalaks hmi's acquaintances. This individual, currently believed to be hiding in West Bengal, has reportedly admitted to a family member that he was responsible for the killing. Authorities are actively pursuing him, having sent a team to apprehend him.The investigation into this gruesome act has unveiled that the killer meticulously chopped Mahalakshmi's body into nearly 50 pieces. It appears the act of dismemberment took place elsewhere before the remains were transported to her home and concealed within the fridge. The absence of bloodstains across the apartment, including the toilet, bedroom, and hall, suggests the body was not dismembered on-site. Officers ob-



served, "There are no traces of the suspect washing the floor bathroom," highlighting the premeditation behind the crime's execution. Contrary to the brutal end Mahalakshmi met, her life was marked by tumultuous relationships, particularly with her estranged husband, Hemanth Das. Das recalled a confrontation in February, where Mahalakshmi assaulted him after he refused her monetary demands, resulting in a non-cognisable register (NCR) case filed against her. Their marital strife was further complicated by allegations of infidelity, leading to their separation. The couple's daughter has since been living with Das.Mahalakshmi's family became alarmed after they were alerted to a foul odor emanating from her rented home. Meena Rana, Mahalakshmi's mother, recounted how they entered the house with a spare key, only to discover the horrifying scene. This tragic incident brings to light the darker undercurrents of personal relationships and the extremities of violence they can precipitate.The circumstances surrounding Mahalakshmi's murder, from the methodical disassembly of her body to the suspect's evasion, underscore the chilling deliberation and efforts to obscure the crime. Police are piecing together the sequence of events, including examining whether the perpetrator attempted to conceal the body in a suitcase found adjacent to her sleeping mat. This case has not only gripped Bengaluru but has also raised questions about the safety and complexities of personal associations.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNALISM

రాయల్ సినిమా

# రెబల్ స్టార్ ప్లానింగ్‌తో మైండ్ బ్లాక్ అంతే..!



రెబల్ స్టార్ ప్రభాస్ ఈమధ్యనే కల్కి 2898 ADతో వచ్చి సూపర్ హిట్ అందుకున్నారు. మరోసారి తాను పాన్ ఇండియా స్టార్ అని కల్కితో ప్రూవ్ చేసుకున్నాడు ప్రభాస్. ఇదిలా ఉంటే ప్రస్తుతం మారుతి డైరెక్షన్ లో రాజా సాబ్ సినిమా చేస్తున్న ప్రభాస్ ఆ సినిమాను పూర్తి చేసే పనుల్లో బిజీగా ఉన్నాడు. రాజా సాబ్ నెక్స్ట్ ఇయర్ సమ్మర్ రిలీజ్ ప్లాన్ చేసినా ఈలోగా తన పోర్షన్ ను పూర్తి చేయాలని ఫిక్స్ అయ్యాడు ప్రభాస్. అదీగాక రాజా సాబ్ సినిమాలో ప్రభాస్ సరికొత్త లుక్ తో కనిపించనున్నాడు. అందుకే ముందు రాజా సాబ్ ని కానిచ్చి తర్వాత మరో సినిమా చేయాలని చూస్తున్నాడు.ఐతే ప్రభాస్ లైన్ లో హను రాఘవపుడి సినిమా ముందు ఈమధ్యనే గ్రాండ్ గా ఓపెనింగ్ అయిన ఈ సినిమా ఓ పక్క షూటింగ్ జరుపుతున్నట్టు తెలుస్తుంది. ప్రభాస్ ఈ సినిమా షూటింగ్ లో అక్టోబర్ నుంచి జాయిన్ అవుతాడని తెలుస్తుంది. ఐతే హను రాఘవపుడి ఈలోగా హీరోయిన్ ఇమ్మాన్వెల్ ఇంకా మెయిన్ కాస్ట్ తో తమిళనాడులోని కరైకుడి టెంపుల్ లో షూటింగ్ చేస్తున్నట్టు తెలుస్తుంది. ఈ సినిమాకు సంబంధించిన షూటింగ్ లొకేషన్ వీడియో ఒకటి సోషల్ మీడియాలో లీక్ అయ్యింది.ప్రభాస్ రాజా సాబ్ పూర్తి చేసిన నెక్స్ట్ డే నుంచే హను సినిమాకు డేట్స్ ఇవ్వనున్నాడని తెలుస్తుంది. సీతారామం లాంటి సూపర్ హిట్ అందుకున్న హను ప్రభాస్ తో మరోసారి పీరియాడికల్ స్టోరీతో వస్తున్నాడు. ఈ సినిమాకు ఫౌజీ అనే టైటిల్ పరిశీలనలో ఉంది. కచ్చితంగా ప్రభాస్ రేంజ్ కు తగినట్టుగానే ఈ సినిమా ఉంటుందని అంటున్నారు.ఈ సినిమా తర్వాత ప్రభాస్ సందీప్ వంగాతో స్పిరిట్ చేయాల్సి ఉంది. ఆ తర్వాత కల్కి 2, సలార్ 2 కూడా లైన్ లో ఉన్నాయి. తప్పకుండా ఈ కాంబినేషన్ సినిమాలన్నీ కూడా ప్రభాస్ రేంజ్ ని తెలియచేస్తాయని చెప్పొచ్చు. రెబల్ స్టార్ ప్రభాస్ ఫ్యాన్స్ కి ఈ సినిమాలన్నీ వరుస ఫీస్ట్ అందిస్తాయని చెప్పడంలో సందేహం లేదు. ప్రభాస్ తో ఎవరైనా కొత్త సినిమా చేయాలంటే దాదాపు ఐదారు ఏళ్ల తర్వాతే అని మాత్రం తెలుస్తుంది. ప్రభాస్ హను రాఘవపుడి సినిమా కేవలం పాన్ ఇండియా కాదు పాన్ వరల్డ్ షేక్ అయ్యేలా ప్లాన్ చేస్తున్నారని తెలుస్తుంది.

## 'అఖండ 2' కోసం 3డి స్కెచ్ వర్క్!



నందమూరి బాలకృష్ణ బ్యాక్ టు బ్యాక్ అఖండ, వీర సింహారెడ్డి, భగవంత్ కేసరి సినిమాలతో భారీ విజయాలను సొంతం చేసుకున్న నేపథ్యంలో బాబీ దర్శకత్వంలో ఒక సినిమాను చేస్తున్న విషయం తెల్సిందే. వచ్చే ఏడాది సంక్రాంతి కానుకగా ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చే విధంగా ప్లాన్ చేస్తున్నారు. అందుకు సంబంధించిన ఏర్పాట్లు జరుగుతున్నాయి. విశ్వసనీయంగా అందుతున్న సమాచారం ప్రకారం వచ్చే నెలలో షూటింగ్ ను ముగించే అవకాశాలు ఉన్నాయి. బాబీ దర్శకత్వంలో చేస్తున్న సినిమా తర్వాత బాలయ్య తదుపరి సినిమా బోయపాటి శ్రీను దర్శకత్వంలో చేయబోతున్నాడు. ఇప్పటికే అధికారిక ప్రకటన వచ్చింది.బాలయ్య, బోయపాటి కాంబోలో ఇప్పటి వరకు సింహా, లెజెండ్, అఖండ సినిమాలు వచ్చి భారీ విజయాన్ని సొంతం చేసుకున్నాయి. ముఖ్యంగా అఖండ సినిమా కు పాన్ ఇండియా స్థాయిలో మంచి స్పందన దక్కింది. బాలయ్య కెరీర్ లో అత్యధిక వసూళ్లు సాధించిన సినిమాగా సైతం అఖండ నిలిచిన విషయం తెల్సిందే. అందుకే బాలయ్య, బోయపాటి కాంబోలో అఖండ 2 సినిమాకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. అఖండ 2 లోనూ బాలయ్య ను డ్యుయెల్ రోల్ లో చూపించబోతున్నట్లుగా సమాచారం అందుతోంది. వచ్చే ఏడాది ఆరంభంలో సినిమా పట్టాలెక్కించే అవకాశాలు ఉన్నాయి.గత కొన్ని నెలలుగా బోయపాటి అఖండ 2 సినిమా కోసం స్క్రిప్ట్ వర్క్ చేస్తూ వస్తున్నాడు. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ వర్క్ సైతం షురూ చేశాడు. అఖండ 2 లో బాలయ్య ను రెండు విభిన్నమైన పాత్రల్లో చూపించబోతున్నాడు. ఆ పాత్రలు ఎలా ఉండాలి అనే విషయమై స్కెచ్ లు వేయిస్తున్నాడు. అయితే 3డి లో స్కెచ్ లు వేయిస్తున్న నేపథ్యంలో మరింత నేచురాలిటీగా మరింత బాగా ఎంపిక చేసే అవకాశాలు ఉన్నాయనే ఉద్దేశ్యంతో బోయపాటి టెక్నాలజీని వినియోగిస్తున్నారని తెలుస్తోంది. అన్ని వర్గాల వారిని ఆకట్టుకునే విధంగా అఖండ 2 సినిమాను రూపొందిస్తున్నట్లు తెలుస్తోంది.ఇప్పటి వరకు బాలకృష్ణ, బోయపాటి కాంబినేషన్ లో వచ్చిన మూడు సినిమాలతో పోల్చితే అఖండ 2 అంతకు మించి అన్నట్లుగా ఉంటుందట. అఖండ సినిమా కథ కు కొనసాగింపుగా అఖండ 2 ఉంటుందా అనే విషయమై క్లారిటీ లేదు. సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారం అనుసారం అఖండ 2 లోనూ ప్రగ్యా జైస్వాల్ హీరోయిన్ గా నటించబోతుందట. బాలీవుడ్ స్టార్ హీరోయిన్ సైతం అఖండ 2 లో నటించబోతుందనే వార్తలు వస్తున్నాయి. బాలకృష్ణ వరుసగా మూడోసారి ఎమ్మెల్యేగా అయిన జోష్ మీద ఉన్నాడు. అందుకు తగ్గట్లుగానే సినిమాలను జోష్ తో చేస్తున్నాడు. కనుక అఖండ 2 సినిమా వచ్చే ఏడాదిలోనే ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశాలు ఉన్నాయి అనే వార్తలు వస్తున్నాయి.

## సందీప్ కిషన్ న్యూ 'మజాకా'



టాలెంటెడ్ యువ హీరో సందీప్ కిషన్ ప్రతీ సినిమాలో ఏదో కొత్త తరహా కాన్సెప్ట్ ను హైలెట్ చేస్తూ ఉంటాడు. అలాగే భాషతో సంబంధం లేకుండా అన్ని వర్గాల ఆడియెన్స్ కు దగ్గరవుతున్నాడం. ఇక తన 30వ సినిమాలో కూడా ఒక డిఫరెంట్ ఎంటర్టైన్మెంట్ అందించబోతున్నట్లు తెలుస్తోంది. ఆ సినిమాకు సంబంధించి ఎప్పటికప్పుడు అప్డేట్స్ ఇచ్చే ప్రయత్నం చేస్తున్నారు.సందీప్ కొత్త చిత్రానికి 'ధమాకా' దర్శకుడు త్రినాథ రావు నక్కినా దర్శకత్వం వహిస్తున్నారు. %ూఖ% ఎంటర్టైన్మెంట్స్, హాస్య మూవీస్ మరియు జీ స్టూడియోస్ కలిసి నిర్మిస్తున్న ఈ సినిమా, రాజేశ్ దండా నిర్మాణంలో సిద్ధమవుతోంది. ఇది ఒక మాస్ ఎంటర్‌టైనర్‌గా రూపొందించబడుతోంది, అందుకే ప్రమోషన్స్‌ను ప్రారంభించిన దశలో, టైటిల్ మరియు ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. %ూఖ%30 అనే ఈ చిత్రానికి 'మజాకా' అనే టైటిల్ ఫిక్స్ చేశారు, ఇది ఒక డిఫరెంట్ కామెడీ డ్రామాగా ఉండనున్నట్లు తెలుస్తోంది. విడుదలైన ఫస్ట్ లుక్ పోస్టర్‌లో సందీప్ కిషన్ సాంప్రదాయ పట్టు పంచె మరియు షర్ట్ ధరించి సంతోషంగా కనిపిస్తున్నాడు. అతను పెద్ద కుర్చీలో కూర్చొని, పెద్ద టేప్ రికార్డర్ ను భుజంపై పెట్టుకున్నాడు. అతని మోడ్రన్ వాచ్ మరియు షూస్, చుట్టూ ఉన్న పూలు, పండ్లు మరియు సంగీత వాయిద్యాలు ఈ ఉత్సవాత్మక వాతావరణాన్ని మరింత అందంగా మార్చుతున్నాయి.సందీప్ కిషన్ ముఖంలో ఉన్న అందమైన చిరునవ్వు, ఈ చిత్రానికి అదనపు ఆకర్షణను ఇస్తుంది. ఈ చిత్రంలో ముఖ్యమైన పాత్రలో రావు రమేష్ కనిపిస్తారు. మేకర్స్ ఇచ్చిన అప్డేట్ ప్రకారం, 'మజాకా' సంక్రాంతికి విడుదలకు సిద్ధంగా ఉంది. సంక్రాంతి సీజన్ ఈ మాస్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ విడుదల చేసేందుకు అత్యంత అనుకూలమైన సమయం అని చెప్పవచ్చు.ప్రసన్న కుమార్ బేజవాడ, ఈ చిత్రానికి కథ, స్క్రీన్‌ప్లే మరియు డైలాగ్స్ రాస్తున్నారు. ఆయన త్రినాథ రావు నక్కినాతో ఉన్న కాంబినేషన్ ను మరోసారి కొనసాగిస్తూ ఉండడం విశేషం. వీరి కలయికలో ఇంతకుముందు వచ్చిన సినిమాలు అన్ని కూడా బాక్సాఫీస్ వద్ద మంచి విజయాన్ని అందుకున్నాయి. ఇక ఇప్పుడు అంతకుమించి అనేలా ఎంటర్టైనర్ ను సిద్ధం చేస్తున్నారు. లియాన్ జేమ్స్ సంగీతం అందిస్తుండగా నిజార్ షఫీ సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. కళా దర్శకత్వానికి బ్రహ్మ కడాలి బాధ్యతలు నిర్వహిస్తున్నారు. త్వరలో ఈ చిత్రానికి సంబంధించి సంగీత ప్రమోషన్లు ప్రారంభమవుతాయని మేకర్స్ తెలిపారు.

## దేవర 'జాన్వీ' క్యారెక్టర్.. ఎలా ఉంటుందంటే?



యంగ్ టైగర్ ఎన్టీఆర్ 'దేవర' మూవీ సెప్టెంబర్ 27న థియేటర్స్ లోకి వస్తోంది. ప్రస్తుతం ఈ మూవీ ప్రమోషన్స్ జోరుగా జరుగుతున్నాయి. తాజాగా 'దేవర' మూవీ సెకండ్ ట్రైలర్ ని కూడా ప్రేక్షకుల ముందుకి తీసుకొచ్చారు. ఈ ట్రైలర్ కి పాజిటివ్ రెస్పాన్స్ వస్తోంది. యంగ్ టైగర్ ఎన్టీఆర్ కెరియర్ లోనే 'దేవర' స్పెషల్ మూవీ అవుతుందని ఫ్యాన్స్ భావిస్తున్నారు. సినిమా రిలీజ్ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారని అని బజ్ చూస్తేనే అర్ధమవుతుంది.ఇక బాలీవుడ్ బ్యూటీ, అతిలోక సుందరి శ్రీదేవి కూతురు జాన్వీ కపూర్ 'దేవర'తో టాలీవుడ్ లోకి అడుగుపెడుతోంది. ఇప్పటికే మూవీ ప్రమోషన్స్ లో ఎన్టీఆర్ జాన్వీ కపూర్ పెర్ఫార్మెన్స్ పై ప్రశంసలు కురిపించారు. మంచి టాలెంటెడ్ యాక్టర్ అంటూ కొనియాడారు. దీంతో జాన్వీ కపూర్ క్యారెక్టర్ ఎలా ఉంటుందో చూడాలనే ఆసక్తి అందరిలో పెరిగింది. అలాగే సౌత్ లో శ్రీదేవికి చాలా మంది అభిమానులు ఉన్నారు.ఆమె కూతురు సౌత్ డెబ్యూ మూవీ కావడంతో శ్రీదేవిని గుర్తుచేసుకునే వారు చాలా మంది ఉన్నారు. సౌత్ ఆడియన్స్ ని జాన్వీ కపూర్ తన పెర్ఫార్మెన్స్ తో ఏ మేరకు మెప్పిస్తుందనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. ఇదిలా ఉంటే తాజాగా 'దేవర' మూవీ సినిమాటోగ్రాఫర్ రత్నవేలు జాన్వీ కపూర్ క్యారెక్టర్, పెర్ఫార్మెన్స్ గురించి ఇంటరెస్టింగ్ విషయాన్ని రివీల్ చేశారు. దేవర మూవీలో జాన్వీ కపూర్ క్యారెక్టర్ సెకెండాఫ్ లో వస్తుందని చెప్పారు.ఆమె తంగం అనే క్యారెక్టర్ లో నటిస్తోంది. దేవర మూవీలో జాన్వీ కపూర్ క్యారెక్టర్ చాలా యునిక్ గా ఉంటుందని తెలిపారు. కచ్చితంగా థియేటర్స్ నుంచి ఆడియన్స్ బయటకి వెళ్ళినపుడు జాన్వీ కపూర్ చేసిన తంగం క్యారెక్టర్ ని గుర్తు చేసుకుంటారని అన్నారు. సుమారు మూడు గంటల నిడివి ఉన్న సినిమాలో మొదటి భాగం అంతా కూడా దేవర క్యారెక్టర్ చుట్టూ తిరుగుతుందనే టాక్ వినిపిస్తోంది. సెకెండాఫ్ లోనే జాన్వీ కపూర్ తంగం, ఎన్టీఆర్ వర క్యారెక్టర్స్ వస్తాయని అంటున్నారు.వీరి కథతోనే 'దేవర పార్ట్ 2'కి లీడ్ ఇచ్చే ఛాన్స్ ఉందని ఫ్యాన్స్ అంచనా వేస్తున్నారు. జాన్వీ కపూర్ కెరియర్ లో ఇదే హైయెస్ట్ బడ్జెట్ మూవీ. అలాగే స్టార్ హీరోతో చేస్తోన్న కమర్షియల్ సినిమా కూడా 'దేవర'నే. అందుకే ఆమెకి 'దేవర' సక్సెస్ చాలా అవసరం. ఈ సినిమా హిట్ అయితే జాన్వీ కపూర్ స్టార్ హీరోయిన్స్ జాబితాలో చేరిపోతుందని అంచనా వేస్తున్నారు. మరి ఈ మూవీ ఆమెకి ఎలాంటి పేరు తీసుకొస్తుందనేది వేచి చూడాలి.




## మా నాన్నమ్మ చనిపోయి 24 గంటలు గడవకముందే.. డ్యూటీకి వచ్చేశా : భారత క్రికెటర్



భారత్ - బంగ్లాదేశ్ ల మధ్య తొలి టెస్టుకు చెపాక్ వేదిక. టీమ్ఇండియా ఘన విజయం సాధించిన సంగతి తెలిసిందే. ఈ మ్యాచ్‌కు భారత క్రికెటర్ అభినవ్ ముకుంద్ వ్యాఖ్యాతగా మారాడు.ఇలాంటి పాత్ర పోషించడం అతడికిదే తొలిసారి. అయినా తన బాధ్యతను చక్కగా నిర్వర్తించాడు. అయితే, ఈ టెస్టు సమయంలోనే తన నాన్నమ్మ ప్రాణాలు విడిచారని.. కానీ, 24 గంటలు గడవకముందే తాను డ్యూటీకి వచ్చినట్లు తాజాగా సోషల్ మీడియా వేదికగా అభినవ్ పోస్టు పెట్టాడు. తన నిర్ణయంపై నాన్నమ్మ సంతోషం వ్యక్తంచేసి ఉంటుందని పేర్కొన్నాడు."మా నాన్నమ్మ చనిపోయి రోజు కూడా గడవలేదు. అయినా, తొలిసారి యాంకర్‌గా మారిన నేను ఆ అవకాశాన్ని వదులుకోకూడదని భావించా. క్రికెటర్ పాత్ర నుంచి హోస్ట్‌గా మారినప్పుడు కాస్త ఆందోళన పడ్డా. చెపాక్‌లో మ్యాచ్ కావడంతో త్వరగా రాగలిగా. సొంత మైదానంలో జరిగిన టెస్టులో భారత్ ఘన విజయం సాధించడం బాగుంది. లోకల్ బాయ్ అశ్విన్ మరింత ప్రత్యేకంగా మార్చేశాడు. షేన్‌వార్న్‌ను సమం చేసి చరిత్ర సృష్టించాడు. తొలిసారి బ్రాడ్‌కాస్టింగ్ కెరీర్‌లోకి ఎంట్రీ ఇచ్చా. జియో సినిమాలో ఇంగ్లిష్‌తోపాటు పార్థివ్ పటేల్‌తో కలిసి తమిళ్‌లోనూ సంభాషించడం బాగుంది. మ్యాచ్ ఆసాంతం కామెంట్రీని ఆస్వాదించా. తప్పకుండా మా నాన్నమ్మ ఇదంతా చూస్తుంటుందని అనుకుంటున్నా. త్వరలో కాన్పూర్‌లో కలుద్దాం" అని ముకుంద్ తెలిపాడు.

## ధోనీతో అతడికి పోలికొద్దు.. ఇంకాస్త సమయం ఇవ్వాలి: దినేశ్ కార్తిక్



దాదాపు 20 నెలల తర్వాత అంతర్జాతీయ టెస్టు క్రికెట్‌లోకి పునరాగమనం చేసిన రిషభ్ పంత్ సెంచరీతో అలరించాడు. బంగ్లాదేశ్‌తో తొలి టెస్టు రెండో ఇన్నింగ్స్‌లో శతకం బాదాడు.ఈ క్రమంలో క్రికెట్ దిగ్గజం ఎంఎస్ ధోనీని సమం చేశాడు. వికెట్ కీపర్ కమ్ బ్యాటర్‌గా అత్యధిక సెంచరీలు (6) సాధించిన భారత బ్యాటర్ల జాబితాలో ఇప్పుడు వీరిద్దరూ సమంగా నిలిచారు. ధోనీ ఎక్కువ ఇన్నింగ్స్ తీసుకోగా.. పంత్ మాత్రం త్వరగా ఈ మార్క్‌ను తాకాడు. దీంతో టెస్టుల్లో ధోనీకంటే రిషభ్ పంత్ అత్యుత్తమమనే వాదన ప్రారంభమైంది. దీనిపై భారత మాజీ క్రికెటర్ దినేశ్ కార్తిక్ స్పందించాడు. అసలు వారిద్దరినీ ఒకరితో మరొకరిని పోల్చవద్దంటూ వ్యాఖ్యానించాడు. పంత్ మరింత సమయం ఇవ్వాలని విశ్లేషకులకు సూచించాడు."ధోనీ - పంత్ పోలికే ఆమోదయోగ్యం కానిది. పంత్ కేవలం 34 టెస్టులే ఆడాడు. ధోనీ ఇప్పటికే అత్యుత్తమ వికెట్ కీపర్‌గా పేరు పొంది ఆటకు వీడ్కోలు పలికాడు. కాబట్టి.. అతడి స్థాయికి చేరుకొనేందుకు పంత్‌కు ఇంకాస్త సమయం ఇవ్వాలి. ఇప్పుడే ఓ నిర్ణయానికి రావడం సరైంది కాదు. అయితే, ఇలాగే కొనసాగితే మాత్రం భవిష్యత్తులో అత్యుత్తమ వికెట్ కీపర్‌గా మారతాడనడంలో ఎలాంటి అనుమానమే లేదు. ధోనీ కేవలం కీపింగ్‌లోనే కాకుండా.. బ్యాటర్‌గా విలువైన పరుగులు చేశాడు. జట్టును అద్భుతంగా నడిపించాడు. టెస్టుల్లో భారత్‌ను అత్యుత్తమ స్థానానికి తీసుకెళ్లాడు" అని డీకే వ్యాఖ్యానించాడు.

**ధోనీతో పోలికపై.. పంత్ ఏమన్నాడంటే?**

ఇప్పుడే కాదు... ధోనీతో పంత్‌ను పోలుస్తూ చాలామంది విశ్లేషకులు తమ అభిప్రాయాలను వెల్లడించేవారు. అయితే, ఇలాంటివి విన్నప్పుడు ఎలా అనిపిస్తుందనే వాటిపై పంత్ స్పందించాడు. "ఇది చెన్నై సూపర్ కింగ్స్ హోం గ్రౌండ్. ఇక్కడ మహీభాయ్ చాలా క్రికెట్ ఆడాడు. నేను ఇప్పటికే ఇలాంటి విషయాలపై స్పందించా. నా చుట్టుపక్కల ఏం జరుగుతుంది? ఎవరు ఏం మాట్లాడుకుంటున్నారనేది పట్టించుకోను. నా అత్యుత్తమ ఆటతీరును ఇచ్చేందుకే ప్రయత్నిస్తా. చెపాక్‌లో నా ఆటను ఆస్వాదించా" అని పంత్ తెలిపాడు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA - 522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH, EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , emil srikanth9550389070@gmail.com